Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 139 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 28-05-2025 పేజీలు :12 వెల :2/-



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.


# భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తాం



గాంధీనగర్: భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.

"నేను గత రెండు రోజులుగా గుజరాత్లో ఉన్నాను. నిన్న వడోదర, దాహెూద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం" అని ఆయన అన్నారు.

"1947లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్ను మూడుసార్లు ఓడించాం" అని మోడీ చెప్పారు.

నేను గత రెండు రోజులుగా గుజరాత్లో ఉన్నాను. నిన్న వడోదర, దాహెూద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం" అని ఆయన అన్నారు."1947లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్ను మూడుసార్లు ఓడించాం" అని మోడీ చెప్పారు.పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతిస్పందనగా 22నిమిషాల్లోనే దాయాది దేశం పాకిస్థాన్కు బుద్ధి చెప్పినట్లు ప్రధాని మోడీ అన్నారు. గుజరాత్ పర్యటనలో ఉన్న రెండో రోజైన ఇవాళ గాంధీనగర్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ%ౌ% ఆపరేషన్ సిందూర్పై ప్రతిపక్షాలు రుజువులు అడుగుతున్నాయని.. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే)లో తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను కేవలం 22 నిమిషాల్లోనే ధ్వంసం చేసినట్లు తెలిపారు. గతంలో చేసిన వైమానిక దాడులపై కూడా విపక్షాలు అనుమానాలు వ్యక్తం చేశాయని.. కానీ ఈసారి మాత్రం ఆపరేషన్ సిందూర్కు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాదులను అంతం చేసినట్లు చెప్పారు.దేశంలో ఉగ్రవాద దాడుల ద్వారా అశాంతి సృష్టించాలని చూస్తే సహించేది లేదని నరేంద్ర మోడీ పాకిస్థాన్ను హెచ్చరించారు. దేశ తొలి హెూంమంత్రి సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ సూచనలను నాటి పాలకులు పెడచెవిన పెట్టడం వల్లే గత 76 ఏళ్లుగా దేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము శాంతినే కోరుకుంటామని, ఇతరులు కూడా శాంతియుతంగా ఉండాలనే ఆకాంక్షిస్తామని, అయితే పరోక్ష యుద్ధంతో తమ సహనాన్ని పరీక్షిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. 1947 నాటి దేశ విభజనను ప్రస్తావిస్తూ, "1947లో దేశం రెండుగా చీలిన రోజే, కశ్మీర్లో తొలి ఉగ్రదాడి జరిగింది. సాయుధ ముఠాల సాయంతో పాకిస్థాన్ కశ్మీర్లోని కొంత భాగాన్ని ఆక్రమించుకుంది. ఆనాడు ఉగ్రవాదులను ఏరివేసి, ఆక్రమిత కశ్మీర్ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ ఇచ్చిన సలహాను పాటించి ఉంటే, దేశంలో ఈ ఉగ్రదాడుల పరంపర కొనసాగేది కాదు. కానీ అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆ సూచనను పట్టించుకోలేదు" అని ప్రధాని విమర్శించారు. అప్పటి నుంచి పర్యాటకులు, యాత్రికులు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని, ఇటీవల పహల్గామ్లో జరిగిన ఘటనే దీనికి నిదర్శనమన్నారు.ఆపరేషన్

మిగతా 2లో

◆ ఆపరేషన్ సిందూర్ తర్వాత పీఓకేలోని ఉగ్ర స్థావరాలకు మళ్లీ చేరుకుంటున్న ముష్కరులు

◆ చొరబాట్లకు ఉగ్రవాదులు యత్నించే అవకాశం ఉందని బీఎస్ఎఫ్ వెల్లడి

◆ నియంత్రణ రేఖ, అంతర్జాతీయ సరిహద్దు వెంబడి నిఘా పటిష్టం

## మళ్లీ క్యాంపులకు తిరిగొస్తున్న ఉగ్రవాదులు



ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ ఆక్రమిత కశ్మీర్లోని తమ స్థావరాలను, లాంచ్ప్యాడ్లను ఖాళీ చేసి పారిపోయిన ఉగ్రవాదులు తిరిగి తమ స్థావరాలకు, లాంచ్ప్యాడ్లకు చేరుకొంటున్నట్లు తమకు పలు సమాచారాలు అందాయని సరిహద్దు భద్రతా దళం( బిఎస్ఎఫ్) మంగళవారం తెలిపింది. దీంతో జమ్మూ, కశ్మీర్లోని వాస్తవాధీన రేఖ( ఎల్ఒసి), అంతర్జాతీయ సరిహద్దు వెంబడి మళ్లీ చొరబాటు యత్నాలు జరిగే అవకాశం ఉందని, ఈ విషయంలో భద్రతా ఏజన్సీలు పూర్తి అప్రమత్తగా ఉండాలని బిఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ శశాంక్ ఆనంద్ విలేఖరుల సమావేశంలో చెప్పారు. ప్రస్తుతానికి ఉగ్రవాదులు ఎప్పుడు చొరబాటుకు యత్నిస్తారనే దానిపై నిర్దిష్టమైన సమాచారం లేదని, అయితే ఉగ్రవాద సంస్థలు అందుకోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తమకు నిరంతరాయంగా సమాచారం అందుతోందని ఆయన చెప్పారు.ఉగ్రవాదులు తిరిగి తమ స్థావరాలకు వస్తున్నారని,

మిగతా 2లో

## వర్షాల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో పని చేయాలి



● సీఎం రేవంత్రెడ్డి

● ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీ వాడాలి: సిఎం

హైదరాబాద్ : రాష్ట్రంలో ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విధంగా రుతుపవనాలు 15 రోజులు ముందుగా వచ్చాయని, దానికి అనుగుణంగా సన్నద్ధమై%ౌ%.. ముందస్తు ప్రణాళికతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. వానలు ముందుగా రావడం వల్ల పలు చోట్ల ధాన్యం సేకరణకు ఇబ్బందులు

మిగతా 2లో

## జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు... కేటీఆర్ పిలుపు

● జూన్ 2న తెలంగాణ భవన్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

● బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహణ

● జాతీయ పతాకం, పార్టీ పతాకాలు ఎగురవేయాలని కేటీఆర్ పిలుపు

● అన్ని జిల్లా కార్యాలయాలు, నియోజకవర్గాల్లోనూ సంబరాలు





## కరోనా విజృంభన..: దేశవ్యాప్తంగా 1000 దాటిన కోవిడ్ కేసులు

న్యూఢిల్లీ: చైనాలో పుట్టి.. ప్రపంచమంతా వ్యాప్తి చెంది.. లక్షలాది మంది ప్రాణాలు బలిగొన్న కోవిడ్(%జశీఙఱ‌స%-19) మరోసారి భారత్లో కోరలు చాస్తుంది. దేశవ్యాప్తంగా మళ్లీ కరోనా వైరస్ వ్యాప్తి ప్రజలను కలవరపెడుతోంది. గత వారం రోజుల్లోనే 750 మందికి పైగా ఈ వైరస్ (%జశీజఱస%-19) బారిన పడినట్టు ఆరోగ్యశాఖ వెల్లడించింది. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీల్లో కొత్త కేసులు పెరిగినట్లు పేర్కొంది. కేరళలో కొత్తగా

మిగతా 2లో

## అన్నీ తెలిసే ఐఎస్ఐతో దోస్తీ



న్యూఢిల్లీ : పాకిస్తాన్ కోసం గూఢచర్యానికి పాల్పడి, ప్రస్తుతం కటకటా ల్లో ఉన్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు తనను కలిసిన పాకిస్తానీ ఆపరేటర్లు నలుగురూ పాకిస్తానీ గూ ఢచా రి సంస్థ ఐఎస్ ఐఏ జెంట్లు అని తె లుసునని పోలీసు లు ధ్రువీకరించా రు. జ్యోతిమ ల్హోత్రా నుంచి మూ డు ఫోన్ల నుంచి,, కీలకమైన డేటా స్వాధీనం చేసుకున్నట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు.పోలీసులు రికవరీ చే సిన డేటాలో ఆమె చాట్ రికార్డులు, కాల్ వివరాలు, వీడియో ఫుటేజ్ తో పాటు నలుగురు ఏజెంట్లతో ఆమె జరిపిన ఆర్థిక లావాదేవీల వివరాలు వెలుగులోకి వ చ్చాయి. జ్యోతి మల్హోత్రా కు నలుగురు



## కవిత రాజకీయ అడుగులు అటువైపేనా..?

### జూన్ 2న సంచలన నిర్ణయం!

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సొంత పార్టీ ఏర్పాటుపై ఉత్కంఠ నెలకొంది. తెలంగాణ జాగృతిని పునరుద్ధరించి, 11 ప్రాంతాలకు సమన్వయకర్తలను నియమించారు. బీఆర్ఎస్ నేతలు కవితను బుజ్జగించే ప్రయత్నం విఫలమైంది. బీజేపీ నేత రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కవిత యొక్క రాజకీయ భవిష్యత్తు తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారుతోంది.సొంత పార్టీపై అసంతృప్తితో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దారెటు అనే

మిగతా 2లో

# భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తాం: ప్రధాని మోడీ

సిందూర్ గురించి మాట్లాడుతూ%&%"ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ తంత్రంగా మార్చుకుంది. దీనిని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల అంత్యక్రియలకు ఆ దేశ ప్రభుత్వ అధికారులు హాజరై, ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. వారి సైన్యం కూడా ఉగ్రవాదులకు సెల్యూట్ చేసింది. ఇది ఉగ్రవాదం కేవలం పరోక్ష యుద్ధం కాదని, పాకిస్థాన్ అనుసరిస్తున్న యుద్ధ వ్యూహమని స్పష్టం చేస్తోంది. దీనికి తగిన రీతిలోనే భారత్ స్పందిస్తుంది" అని అన్నారు.దేశంలో ఉగ్రవాద దాడుల ద్వారా అశాంతి సృష్టించాలని చూస్తే సహించేది లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌ను హెచ్చరించారు. దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సూచనలను నాటి పాలకులు పెడచెవిన పెట్టడం వల్లే గత 76 ఏళ్లుగా దేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ప్రస్తావించారు."ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ తంత్రంగా మార్చుకుంది. దీనిని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల అంత్యక్రియలకు ఆ దేశ ప్రభుత్వ అధికారులు హాజరై, ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. వారి సైన్యం కూడా ఉగ్రవాదులకు సెల్యూట్ చేసింది. ఇది ఉగ్రవాదం కేవలం పరోక్ష యుద్ధం కాదని, పాకిస్థాన్ అనుసరిస్తున్న యుద్ధ వ్యూహమని స్పష్టం చేస్తోంది. దీనికి తగిన రీతిలోనే భారత్ స్పందిస్తుంది" అని మోదీ అన్నారు.తాము శాంతినే కోరుకుంటామని, ఇతరులు కూడా శాంతియుతంగా ఉండాలనే ఆకాంక్షిస్తామని, అయితే పరోక్ష యుద్ధంతో తమ సహనాన్ని పరీక్షిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. 1947 నాటి దేశ విభజనను ప్రస్తావిస్తూ, "1947లో దేశం రెండుగా చీలిన రోజే, కశ్మీర్‌లో తొలి ఉగ్రదాడి జరిగింది. సాయుధ ముఠాల సాయంతో పాకిస్థాన్ కశ్మీర్‌లోని కొంత భాగాన్ని ఆక్రమించుకుంది.ఆనాడు ఉగ్రవాదులను ఏరివేసి, ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఇచ్చిన సలహాను పాటించి ఉంటే, దేశంలో ఈ ఉగ్రదాడుల పరంపర కొనసాగేది కాదు. కానీ అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆ సూచనను పట్టించుకోలేదు" అని ప్రధాని విమర్శించారు. అప్పటి నుంచి పర్యాటకులు, యాత్రికులు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని, ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఘటనే దీనికి నిదర్శనమని అన్నారు.దేశ తొలి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ మాటలు విని ఉంటే భారత్‌లో ఉగ్రదాడుల పరంపర ఉండేది కాదని, ప్రధాని మోడే పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా గుజరాత్‌కు వెళ్లిన ఆయన , మంగళవారం పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్థాన్‌ఉగ్రదాడులతో భారత్‌లో అలజడి సృష్టించాలని చూస్తే మౌనంగా ఉండబోమని హెచ్చరించారు. " ఉగ్రవాదాన్ని పాక్ ఒక యుద్ధ వ్యూహంగా అనుసరిస్తోంది. దీన్ని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. పాక్‌లో ఉగ్రవాదుల అంత్యక్రియలకు ప్రభుత్వ అధికారులు హాజరయ్యి, ప్రభుత్వ లాంఛనాలతో జరిపించారు. ఆ దేశ ఆర్మీ కూడా వారికి సెల్యూట్ చేసింది. ఉగ్రవాదం అనేది పరోక్ష యుద్ధం కాదని, పాకిస్థాన్ యుద్ధ వ్యూహమని ఇది రుజువు చేస్తోంది. దానికి తగినట్టే స్పందిస్తాం.భారత్ ఎవరితోనూ యుద్ధ కోరుకోవట్లేదు. మేము శాంతంగా ఉండటంతోపాటు ఇతరులు అలాగే ఉంటారనుకుంటాం. కానీ పరోక్ష యుద్ధంతో మా బలాన్ని పరీక్షిస్తే సహించేది లేదు " అని మోడీ పేర్కొన్నారు. 1947 నాటి భారత విభజన గురించి మోడీ సభలో ప్రస్తావించారు. 1947లో భారత్ రెండు ముక్కలైంది. అదే రోజు రాత్రి కశ్మీర్‌లో తొలిసారి ఉగ్రదాడి జరిగింది. సాయుధ మూకల సాయంతో కశ్మీర్ లోని కొంత బాగాన్ని పాక్ ఆక్రమించుకుంది. ఆ రోజున ఉగ్రవాదులను ఏరివేసి, ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ సలహా విని ఉంటే. భారత్‌లో ఉగ్రదాడుల పరంపర కనిపించేది కాదు. కానీ అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆ మాట వినలేదు. అప్పటి నుంచి పర్యాటకులు, యాత్రికులు, పౌరుల లక్షంగా ఉగ్రదాడులు జరుగుతూనే ఉన్నాయి. పహల్గాంలో జరిగింది కూడా అందుకు ఉదాహరణ " అని మోడీ వెల్లడించారు.

# మళ్లీ క్యాంపులకు తిరిగొస్తున్న ఉగ్రవాదులు

శిక్షణ కూడా పొందుతున్నారని, నిఘా తక్కువగా ఉందని ఎప్పుడయితే భావిస్తారో అప్పుడు చొరబాట్లకు యత్నించవచ్చని ఆయన చెప్పారు. అది ఎల్ఒసి కావచ్చు లేదా అంతర్జాతీయ సరిహద్దు కావచ్చు మన భద్రతా దళాలు అన్ని ప్రాంతాల్లో పూర్తి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా మన సాయుధ దళాలు ఉగ్రవాదులకు చెందిన కచ్చితమైన లక్షాలపై జరిపిన దాడుల్లో దాదాపు వంద మంది ఉగ్రవాదులు హతమైన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా గత నెల 10న ఉగ్రవాదుల చేతిలో ముగ్గురు భద్రతా జవాన్లు మృతి చెందినందుకు గుర్తుగా సాంబా సెక్టార్‌లో ఒక పోస్టుకు 'సిందూర్' పేరు పెట్టాలని బిఎస్ఎఫ్ ప్రతిపాదించింది.

# వర్షాల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో పని చేయాలి

తలెత్తాయని, రైతులు ఆందోళన చెందారని ముఖ్యమంత్రి అన్నారు. మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం భరోసా ఇచ్చారు. విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచడం, మిగిలిపోయిన చోట ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఇసుక అక్రమ రవాణా వంటి కీలకమైన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి పలు సూచనలు చేశారు.సీజన్ కు అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై ఆయా జిల్లాల ఇంచార్జీ మంత్రులు 29, 30 తేదీల్లో జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశాలు నిర్వహించి జూన్ 1 నాటికి నివేదికలు అందజేయాలని చెప్పారు. రాబోయే నెల రోజులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగెత్తించాల్సిందేనని స్పష్టం చేశారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, సేకరించిన ధాన్యంపై 48 గంటల్లో రైతులకు రూ. 12,184 కోట్లు చెల్లించినట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 90 శాతం మేరకు ధాన్యం సేకరణ పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా కలెక్టర్లను అభినందించారు.అలాగే, రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించే విషయంలో అక్కడక్కడ ఇబ్బందిగా మారిన విషయాన్ని ప్రస్తావించి తీసుకోవలసిన చర్యలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 29 శాతం అధిక వర్షపాతం నమోదైందని, సీజన్ ముందుగా రావడంతో ప్రత్యేకంగా వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.మిగిలిపోయిన చోట ధాన్యం సేకరణ విషయంలో కలెక్టర్లు ప్రో యాక్టివ్‌గా ఉండాలని, వానాకాలం సీజన్‌లో తీసుకోవలసిన చర్యలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఇసుక అక్రమ రవాణా నియంత్రణలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా తీసుకోవలసిన చర్యలను వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.భూభారతి పేద రైతులకు చుట్టమని సిఎం రేవంత్ రెడ్డి(%జవీ =వఝుత్‌ష్త్ర =వసఎఎ%) అన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో సిఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు హాజరయ్యారు. ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతిపై ఈ సమీక్షలో చర్చించారు.ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలని సిఎం (%జవీ =వఝుత్‌ష్త్ర =వసఎఎ%) అన్నారు. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలని పేర్కొన్నారు. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలని తెలిపారు. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలని సూచించారు. 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు.

# కార్యకర్తల పోరాటంతోనే టిడిపికి అధికారం- చంద్రబాబు



కడప %–% కార్యకర్తల పోరాటం వల్లే పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎత్తిన జెండా దించకుండా కార్యకర్తలు పోరాటం చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నించే గొంతులను నొక్కారని పేర్కొన్నారు. అంతేకాదు.. అక్రమ కేసులు పెట్టి హింసించారన్నారు. ఇక ప్రశ్నించిన కార్యకర్తలను పొట్టన బెట్టుకున్నారని ఆయన తెలిపారు. పసుపు సింహం చంద్రన్నను దారుణంగా చంపారన్నారు. అలాగే ఎంతో మంది కార్యకర్తలు ప్రాణత్యాగాలు సైతం చేశారని వివరించారు. కార్యకర్తల పోరాట స్ఫూర్తి చరిత్రలో నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు చెప్పారు. పార్టీ కార్యకర్తల త్యాగాలను వృథా కానివ్వమని ఈ సందర్భంగా ఆయన కేడర్‌కు భరోసా ఇచ్చారు.

కడప మహానగరం వేదికగా 44వ మహానాడు ను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. ముందుగా టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ, తొలిసారి దేవుని గడప కడపలో మహానాడు నిర్వహిస్తున్నామని ఈ సారి మహానాడు చరిత్ర సృష్టించబోతోందని ఆయన స్పష్టం చేశారు. ఉమ్మడి కడప జిల్లాలో మొత్తం 10 అసెంబ్లీ స్థానాలకుగానూ 7 చోట్ల తెలుగుదేశం పార్టీ గెలిచిందన్నారు. ఈసారి మరింత కష్టపడి మొత్తం 10 స్థానాలు గెలవాలని ఈ సందర్భంగా పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు.తన పాదయాత్ర నుంచి లోకేష్ యువగళం వరకు.. కార్యకర్తల్లో అదే స్ఫూర్తి, అదే పోరాట పటిమ ఉందన్నారు. జెండా మోస్తున్న కార్యకర్తలే.. టీడీపీ బలమని ఆయన అభివర్ణించారు. తెలుగు జాతి అభివృద్ధి కోసమే టీడీపీ పని చేస్తుందని స్పష్టం చేశారు. పటేల్ %–% పట్వారీ వ్యవస్థ రద్దు, బీసీలకు రాజ్యాధికారం తదితర అంశాలు తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమైనాయని వివరించారు. అలాగే రూ.2 కిలో బియ్యం, సబ్సిడీ కరెంట్ కూడా ఈ పార్టీనే తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అన్ని ప్రాంతాలు, వర్గాల అభివృద్ధే తమ పార్టీ లక్ష్యమని ఆయన వెల్లడించారు.గతంలో విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. పాలన అంటే వేధింపులే అన్నట్లుగా గతంలోని పాలకులు వ్యవహరించారన్నారు. తెలుగుదేశంతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. బీసీలను అధికారంలో భాగస్వాములం చేశామన్నారు. అవినీతి రహిత పాలనను అందిస్తున్నామని చెప్పారు. ఇక ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడ్డామని స్పష్టం చేశారు. జవాబుదారీ వ్యవస్థను దేశానికే పరిచయం చేశామన్నారు. భావితరాల భవిష్యత్ కోసం కార్యక్రమాలు రూపకల్పనకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రం ఫస్ట్ అనేదే టీడీపీ నినాదమని ఆయన పేర్కొన్నారు.కార్యకర్తల కష్టానికి గౌరవం, గుర్తింపు ఇచ్చి సంక్షేమాన్ని అందిస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఎజెండాగా పార్టీ ప్రస్థానం సాగుతోందని తెలిపారు. సంక్షేమం, సంస్కరణలు, అభివృద్ధికి టీడీపీనే ట్రెండ్ సెట్టర్ అని ఆయన స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర–2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేశామని చెప్పారు. ఇక 2047 నాటికి జీరో పావర్టీ సాధిస్తామని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ప్రజల్లో ఆర్థిక అసమానతలు తగ్గిస్తామన్నారు. అందరూ ఆరోగ్యం, ఆనందంగా ఉండాలన్నదే తమ విధానమని తెలిపారు.రాజకీయాల్లో విలువలు పెంచిన ఏకైక పార్టీ టీడీపీ అని గుర్తు చేశారు. ప్రాంతీయ పార్టీగా పుట్టి.. జాతీయ స్థాయిలో ఎదిగామన్నారు. పార్టీ పనైపోయిందన్న వారి పనే అయిపోయిందన్నారు. ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలను ఎదుర్కున్నామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నీతి, నిజాయితీకి టీడీపీ బ్రాండ్ అని ఆయన అభివర్ణించారు.ప్రతి క్షణం ప్రజల కోసమే పనిచేస్తున్నామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. ఒక్కో ఇటుక పేరుస్తూ రాష్ట్రాన్ని నిలబెడుతున్నామన్నారు. 2024లో ఏపీ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వచ్చాయని తెలిపారు. కూటమి పాలనతో ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందన్నారు. 2024 ఎన్నికల ఫలితాలతో ప్రజల్లో ఆశలు చిగురించాయని చెప్పారు.

ఇక వెల్త్, హెల్త్, హ్యాపీ సొసైటీ తమ విధానమని ఆయన చెప్పారు. రాష్ట్రంలో నేరస్తులకు చోటు లేదన్నారు. ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తామని హెచ్చరించారు. తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదని స్పష్టం చేశారు. నేరస్తులు ఎక్కడున్నా వారిని వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు ప్రకటించారు.వైసీపీ అవినీతి, అక్రమాలపై రాజీ లేని పోరాటం చేశామని ఆయన గుర్తు చేసుకున్నారు. ఎన్నికల్లో మనల్ని గెలిపించి అవినీతిపరులను తరిమేశారని తెలిపారు. అక్రమార్కులను శిక్షించే బాధ్యతను మనకు ప్రజలు అప్పగించారన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ఒక గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. ఏడాదిలో మూడు విడతలుగా అన్నదాత సుఖీభవ చేపడతామన్నారు. కేంద్రం ఇచ్చే రూ. 6 వేలతో కలిపి 3 విడతల్లో రూ.20 వేలు అందేస్తామని తెలిపారు.ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. దేశంలో పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని కేంద్రానికి ఆయన సూచించారు. డిజిటల్ కరెన్సీ వచ్చాక పెద్ద నోట్ల అవసరం లేదని.. వాటి రద్దుతోనే అవినీతిని అరికట్టగలమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ప్రాజెక్టులు ప్రారంభించి.. పూర్తి చేసిన పార్టీ టీడీపీని గుర్తు చేశారు. 30 ఏళ్ల క్రితమే ఇజ్రాయెల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్‌ను రాష్ట్రానికి తీసుకు వచ్చామని వివరించారు. గత ఐదేళ్లలో ఒక్క పైసా కూడా ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టలేదని మండిపడ్డారు. ఈ ఏడాదే హంద్రీనీవా పనులు పూర్తి చేసి.. నీళ్లిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాయలసీమ రైతులను బలోపేతం చేసేలా.. పోలవరం %–% బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. తెలుగు జాతి ముందు ఉండాలంటే.. టీడీపీ ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## శోభనకు పద్మభూషన్..మందకృష్ణకు పద్మశ్రీ



ఢిల్లీలో పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం రాష్ట్రపతి భవన్ లో మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సినీనటి శోభన పద్మభూషన్ అందుకోగా.. ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందకి పద్మభూషణ్ , 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే.

అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. పార్టీతో దూరంగా ఉంటున్న కవిత.. సొంత పార్టీ దిశగా అడుగులు వేస్తున్నారనే ఊహాగానాలు తెలంగాణ రాజకీయవర్గాల్లో జోరందుకుంది. ఇక నిన్న కవితతో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు దామోదరరావుతో పాటు పార్టీ లీగల్ సెల్ ఇంచార్జ్ గండ్ర మోహనరావు సమావేశమయ్యారు. కవితను బుజ్జగించేందుకు ఆ ఇద్దరు నేతలు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందని తెలుస్తోంది.

మరోవైపు కవిత వ్యవహారంపై బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. తండ్రి, కూతురి మధ్య మధ్యవర్తులెందుకని ప్రశ్నించారు. జూన్ 2న కవిత కొత్త పార్టీ పెడుతున్నారని.. షర్మిల తరహాలో కవిత కూడా పాదయాత్ర చేస్తారని కామెంట్ చేశారు. ఇదిలా ఉంటే తన యాక్షన్ ప్లాన్ అమలు చేసే దిశగా కవిత అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ జాగృతికి సంబంధించి 11 ఏరియాలకు కోఆర్డినేటర్లను నియమించారు. సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు చేశామన్నారు. టీజీబీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. మోదీ కోసమే సీఎం రేవంత్ పనిచేస్తున్నారని విమర్శించారు.ఇటీవలె ఆమె బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు వ్యక్తిగతంగా రాసిన ఒక లేఖ లీక్ అయిన విషయం తెలిసిందే. దానిపై కవిత స్పందిస్తూ.. తన లేక ఎలా లీక్ అయింది అంటూ ప్రశ్నించారు. పార్టీలో కోవర్టులు ఉన్నారని, కేసీఆర్ దేవుడే కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయంటూ మండిపడ్డారు. కవిత లేకపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పరోక్షంగా స్పందించిన విషయం తెలిసిందే. ఎవరైనా లేఖలు రాయొచ్చని, తమది ప్రజాస్వామ్యం ఉన్న పార్టీ అని.. అయితే సమస్యలుంటే అంతర్గతంగా పరిష్కరించుకుంటామని కూడా ఆయన అన్నారు.

## అన్నీ తెలిసే ఐఎస్ఐతో దోస్తీ

పాకిస్తానీ నిఘా కార్యకర్తలతో ప్రత్యక్ష సంబంధం ఉందని ఫోరెన్సిక్ నివేదిక వెల్లడించింది.ఆమె పాకిస్తాన్ లో పర్యటించనప్పుడల్లా ప్రత్యేక మర్యాదలు జరిగేవని, పోలీసు అధికారి తెలిపారు. ఆమె నుంచి రికవరీ చేసుకున్న డిజిటల్ డేటా ను నిపుణులు పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు.పాకిస్తాన్ అధికారి ఎహ సాన్ –ఉర్– రహీం అలియాస్ డానిష్ తో తనకు పరిచయం ఉందని, డానిష్ ను తాను నేరుగా కలిసి మాట్లాడానని జ్యోతి మల్హోత్రా అంగీకరించింది. అలాగే ఇతర యూట్యూబ్ నిపుణులతో పరిచయం ఉందని తెలిపారు. ఆ మూడు మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్ తో పాటు హర్యానా సిక్కు గురుద్వారా మేనేజ్ మెంట్ కమిటీ ఐటీ ఇన్ చార్జి హర్ కీరత్ సింగ్ కు చెందిన ఫోన్ లను ఫోరెన్సిక్ పరీక్షకు పంపినట్లు పోలీసు అధికారి తెలిపారు. భారతదేశ ఐక్యత, సమగ్రతకు హాని కలిగించే చర్యలకు పాల్పడినందుకు, అధికార రహస్యాల చట్టం కింద, భారతీయ న్యాయ సంహిత చట్టాలకింద జ్యోతి మల్హోత్రాపై అభియోగాలు నమోదు చేశారు. శతృదేశానికి కీలక సమాచారాన్ని పంచుకున్నారనే అనుమానంతోజ్యోతి మల్హోత్రాతో పాటు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ లకు చెందిన 12 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## కరోనా విజృంభన..: దేశవ్యాప్తంగా 1000 దాటిన కోవిడ్ కేసులు

335 ఇన్ఫెక్షన్లు నమోదు అయ్యాయదీంతో కేరళలో యాక్టివ్ కేసుల సంఖ్య 430కి చేరింది. మహారాష్ట్రలో 153, ఢిల్లీలో 104 కేసులు నమోదు అయ్యాయి. గుజరాత్‌లో 83, కర్ణాటకలో 47, ఉత్తరప్రదేశ్‌లో 15, పశ్చిమ బెంగాల్‌లో 12 కేసులు ఉన్నాయ. బాధితులు చాలా వరకూ ఇంట్లోనే ఉంటూ చికిత్స తీసుకుంటున్నారని.. కేసుల పెరుగుదలతో భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర స్పష్టం చేసింది.

అధిక కేసుల నేపథ్యంలో కేరళ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాపిడ్ రెస్పాన్స్ బృందాలతో సమావేశం నిర్వహించి వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలప చర్చించింది. వ్యాధి తీవ్రత లేకున్నా అందరూ జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వం సూచించింది.

## మరోసారి అమెరికాలో విజృంభిస్తున్న కరోనా మహమ్మారి.. 7 రోజుల్లో 350 మరణాలు!

రీఎంట్రీ తర్వాత ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి పంజా విసురుతోంది. కరోనా కొత్త వేరియంట్‌ను లైట్ తీసుకోవద్దంటున్నారు నిపుణులు. తాజాగా అమెరికాలో రూపుమార్చుకున్న కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే 350 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ( తెలిపింది. ఈ సంఖ్య మునుపటి కంటే తక్కువగా ఉందని పేర్కొంది.

మరోసారి అమెరికాలో విజృంభిస్తున్న కరోనా మహమ్మారి.. 7 రోజుల్లో 350 మరణాలు!

%కరోనా రీఎంట్రీ కలకలం రేపుతోంది. అది కొత్త రూపంలో పంజా విసురుతోంది. ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. ఇటు భారత్ పాటు అమెరికాలో కోవిడ్ –19 కేసులు పెరుగుతున్నాయి. అమెరికాలో కరోనా ధాటికి గత వారం రోజుల్లో వందలాది మందిని ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం పరిస్థితి మునుపటిలా దారుణంగా లేనప్పటికీ, కరోనా పూర్తిగా పోలేదని ఖచ్చితంగా స్పష్టమైంది. గత కొన్ని వారాలుగా మన దేశంలోని వివిధ ప్రాంతాల నుండి కరోనా కేసులు నమోదవుతున్నాయి.కొవిడ్–19 మళ్లీ డేంజర్‌బెల్స్ మోగిస్తోంది. దేశవ్యాప్తంగా వందలాది కరోనా కేసులు నమోదవుతున్నాయి. కేరళలో 430కి పెరిగిన యాక్టివ్ కేసులు. మహారాష్ట్రలో 209, ఢిల్లీలో 104, గుజరాత్‌లో 83.. తమిళనాడులో 69, కర్నాటకలో 47, ఉత్తరప్రదేశ్‌లో 15, పశ్చిమ బెంగాల్‌లో 11 యాక్టివ్ కేసులు ఉన్నట్లు కేంద్ర వైద్యారోగ్య శాఖ తెలిపింది. ఇటు తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో కరోనా కేసులు నమోదు అవుతుండగా.. నోయిడాలో 9 కరోనా కేసులు రికార్డ్ అయ్యాయి. గణాంకాలే కాదు, కరోనా మరణాలు కూడా మరోసారి భయాన్ని పెంచాయి. ఇప్పటివరకు 7 మంది మహమ్మారి బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. అయితే వారి మరణానికి కారణం కరోనా లేదా మరేదైనా వ్యాధి కాదా అనేది స్పష్టంగా లేదు.దేశంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో అన్ని రాష్ట్రాలను కేంద్రం అలర్ట్ చేసింది. ముందు జాగ్రత్తగా ఆస్పత్రులు సిద్ధం చేయాలని ఆదేశించింది. అయితే.. ఆయా రాష్ట్రాల్లోని కరోనా బాధితులకు స్వల్ప లక్షణాలు మాత్రమే ఉన్నాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. బాధితుల్లో ఎక్కువమంది ఇంట్లోనే చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపింది. భయపడాల్సిన అవసరం లేదని సూచించింది. అదేవిధంగా, థాయిలాండ్‌లో పరిస్థితి మరింత దిగజారుతున్నట్లు కనిపిస్తోంది, ఇక్కడ కేవలం ఒక వారంలోనే 50 వేలకు పైగా కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి.

మరోవైపు, అమెరికాలో కరోనా ఇప్పటికీ ప్రాణాలను బలిగొంటోంది. గత వారం 350 మంది అమెరికన్లు కోవిడ్–19 కారణంగా మరణించారని సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (%జణజ%) తెలిపింది. ఈ సంఖ్య మునుపటి కంటే తక్కువగా ఉంది. కానీ ఆందోళన కొనసాగుతోంది. %చీదీ%.1.8.1 అనే కొత్త సబ్–వేరియంట్ అమెరికా, సింగపూర్, హాంకాంగ్‌లతో సహా ఆసియాలో విస్తరిస్తోంది. శాస్త్రవేత్తల ప్రకారం, ఈ వైవిధ్యమైన వైరస్ వేగంగా వ్యాపిస్తుంది. అయినప్పటికీ దాని తీవ్రత గురించి పరిశోధనలు ఇంకా కొనసాగుతున్నాయి.అమెరికాలో కేవలం 23% పెద్దలు మాత్రమే బుస్టర్ డోస్ వ్యాక్సిన్ తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. పిల్లలలో ఈ సంఖ్య ఇంకా తక్కువగా ఉంది. కేవలం 13% మాత్రమే. టీకాలు వేయకపోవడం, కాలక్రమేణా రోగనిరోధక శక్తి బలహీనపడటం రెండూ ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయని నిపుణులు అంటున్నారు. వృద్ధులు, ఇప్పటికే అనారోగ్యంతో ఉన్నవారిపై ఈ వైరస్ ఎక్కువ ప్రభావం చూపుతోంది. అందువల్ల, 65 ఏళ్లు పైబడిన వారు ప్రతి ఆరు నెలలకు రెండు డోసుల వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు.మరో ప్రధాన కారణం ఏమిటంటే, పరిస్థితి మరింత దిగజారే వరకు ప్రజలు చికిత్స తీసుకోకపోవడమే అంటున్నారు నిపుణులు. మోల్నుపిరవిర్ (మెర్క్), పాక్లోవిడ్ (ఫైజర్) వంటి యాంటీవైరల్ మాత్రలు %ఖూ%లో అందుబాటులో ఉన్నాయి, వీటిని లక్షణాలు ప్రారంభమైన ఐదు రోజుల్లోపు తీసుకోవచ్చు. కానీ చాలా మంది వాటిని సరైన సమయంలో ఉపయోగించరు. సకాలంలో పరీక్షలు, మందులతో తీవ్రమైన ఇన్ఫెక్షన్లను నివారించవచ్చని వైద్యులు అంటున్నారు.

సత్యమేవ జయతే



## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల ధర్నా



సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని తరుగు తీయకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సారంగాపూర్ మండలంలోని ధని గ్రామం వద్ద స్వర్ణ- నిర్మల్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తిందని ఐకెపి సెంటర్ నిర్వాహకులు త్వరితగతిన కొనుగోలు చేయకపోవడంతో విక్రయానికి తీసుకువచ్చిన వరి ధాన్యం నీటి పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే లారీల కొరత మూలంగా ధాన్యం రైస్ మిల్లులకు తరలించకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.

కష్టపడి అప్పు సప్పుచేసి పంట పండిస్తే కొనుగోలు కేంద్రంలో సెంటర్ నిర్వాహకుల అలసత్వం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. రైతులు నష్టపోతే పంటకు చేసిన అప్పులు ఎలా తీరుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తడిచిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గంటపాటు ధర్నా, రాస్తారోకో చేయడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ధర్నా చేస్తున్నారన్న విషయం తెలియడంతో ఎస్సై శ్రీకాంత్ ధని గ్రామానికి చేరుకొని రైతులతో మాట్లాడి ధర్నాను శాంతింప చేశారు. అలాగే సెంటర్ నిర్వాహకులతో మాట్లాడి ధర్నాను విరమించారు.

## భూముల కొలతల్లో సర్వేయర్ల పాత్ర కీలకం : కలెక్టర్ రాజర్షి షా



సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్: భూముల కొలతల్లో సర్వేయర్ల పాత్ర కీలకమని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణ కారయక్రమంలో ఆయన మాట్లాడారు. భూముల కొలతల్లో సర్వేయర్ల పాత్ర చాలా ముఖ్యమని, భూమి సరిహద్దులను గుర్తించడం, కొలతలను తీసుకోవడం, భూమి నమూనాలను తయారు చేయడం ద్వారా సర్వేయర్లు భూమిని సరిగ్గా ఉపయోగించుకోవడానికి , ప్లాన్ చేయడానికి సహాయపడతారు.

భూములకు సంబంధించి శిక్షణలో అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రత్యేకించి రెవెన్యూకు సంబంధించి గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయంలో అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లదే ముఖ్యపాత్ర అని పేర్కొన్నారు. సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం శిక్షణకు వారికి సర్వే సామాగ్రిని పంపిణీ

## పెండింగ్ బిల్లుల కోసం ముఖ్యమంత్రికి వినతిపత్రం.. కడెంలో తాజా మాజీ సర్పంచుల అరెస్టు

సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని



ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేయడానికి హైదరాబాద్ వెళ్లేందుకు సిద్ధమైన తాజీ మాజీ సర్పంచులను కడెం పోలీసులు అరెస్టు చేశారు. కడెం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచుల ఇళ్లలోకి ఉదయాన్నే వెళ్లి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్నదని, ఇళ్లలో నుంచి సర్పంచులను అరెస్టు చేసి తీసుకురావడం ఏంటని మండిపడ్డారు. తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాది కాలంగా అడుగుతుంటే కనీసం తమ సమస్యలను పట్టించుకోవడం లేదని చెప్పారు. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి బిల్లుల కోసం ఎదురు చూస్తున్న తమకు బిల్లులు ఇచ్చి ఊరటనివ్వల్సింది పోయి ఇలా అక్రమ అరెస్ట్ చేస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు.

## సైబర్ క్రైమ్ నేరాలపై భక్తులకు అవగాహన కల్పించిన పోలీసులు



సత్యమేవ జయతే - వేములవాడవేములవాడ : రాజన్న సన్నిధికి వచ్చే భక్తులను సిరిసిల్ల జిల్లా పోలీసులు సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తం చేస్తున్నారు. మంగళవారం వేములవాడ రాజన్న ఆలయ పరిసరాల్లో భక్తులకు సైబర్ నేరాల పట్ల జిల్లా సైబర్ క్రైమ్ పోలీసుల బృందం రాజు, శ్రీకాంత్ బ్లూ కోట్ పోలీసులతో కలిసి అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తుల నంబర్ల నుండి బహుమతులు వచ్చాయని, నగదు ప్రైజ్ మనీ గెలుచుకున్నారని ఇలా అనేక రకాలుగా మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపి ఆర్థిక నేరాలకు పాల్పడే అవకాశం ఉందని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా మీరు ఎంపికయ్యారని సంబంధిత వివరాలు తెలపాలని కూడా మోసానికి పాల్పడుతున్నట్లు వివరించారు. ఇలా ఎవరైనా గుర్తు తెలియని నెంబర్ల ద్వారా ఫోన్‌కు సందేశాలు వస్తే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మన వ్యక్తిగత సమాచారం, బ్యాంకు లావాదేవీలను ఎట్టి పరిస్థితులలోనూ ఎవరికి చెప్పొద్దన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని భక్తులకు సూచించారు.

# పేదలపై బలవంతం.. పెద్దలకు విన్నపం!





**'ఫుట్ పాత్'పై బడా వ్యాపారుల ఇష్టారాజ్యం**

**గరీబోళ్ల జీవనోపాధిపై పాలకుల జులుం**

**'బిజినెస్ మెన్స్' పై చర్యలకు లేని ధైర్యం**

**ప్రధాని డ్రైనేజీపై ఉన్న 'పాదచారుల మార్గం' కబ్జా**

**వస్తువులు, వెహికిల్స్ పార్కింగ్ తో ఇబ్బందులు**

**నిరుపేదలకు హెచ్చరికలు.. సంపన్న వ్యాపారులకు విజ్ఞప్తులు**

**పోలీసుల ప్రకటనల్లోనూ వివక్ష**

**-ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464**

సత్యమేవ జయతే ఆదిలాబాద్ జిల్లా (మే 27) 'అంబేద్కర్ చౌక్, నేతాజీ చౌక్ వంటి ప్రధాన చౌక్ లలో రోడ్డుపై చిరు వ్యాపారాల వల్ల ట్రాఫిక్ కు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి చిరు వ్యాపారాలను అక్కడి నుంచి తొలగించాం. పాత వారు, ఎవరైనా కొత్త వారు వచ్చి మళ్లీ వ్యాపారాలు ప్రారంభించడానికి ప్రయత్నిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. వారి బండ్లు సీజ్ చేసి తిరిగి ఇవ్వం.'

- 'షాపుల ఎదుట నాలాలపై ఉన్న ఫుట్ పాత్ నడవడానికి మాత్రమే. వ్యాపారులు తమ వ్యాపారాలకు సంబంధించిన ఎటువంటి వస్తువులు, ఇతర పరికరాలు ఏమీ పెట్టొద్దని విన్నపం. ఏమైనా పెడితే వాటిని కూడా సీజ్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. వ్యాపారాలకు సంబంధించి ఎటువంటి వస్తువులు ఫుట్ పాత్ పై పెట్టవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం'

శివాజీ చౌక్, నేతాజీ చౌక్ వంటి ప్రాంతాల్లో జీవనోపాధి కోసం చిరు వ్యాపారాలు చేసే వారిని తొలగించిన తర్వాత పోలీసులు మైక్ ద్వారా చేసిన బహిరంగ ప్రకటన ఇది. చిరు వ్యాపారుల పట్ల హెచ్చరించినట్లు మాట్లాడిన పోలీసులు.. అదే బడా వ్యాపారులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు మాట్లాడారు. ఇది చాలు.. ఆర్థిక అంతరాల వల్ల న్యాయం, చర్యల పట్ల ఎలాంటి బేధాలు ఉంటాయో చెప్పడానికి.

వాళ్లను ముట్టుకునే ధైర్యం లేదా?

అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్, పంజాబ్ చౌక్, నేతాజీ చౌక్.. ఇలా ప్రధాన మార్కెట్ లోని చాలా ప్రాంతాల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి మెయిన్ డ్రైనేజీ సిస్టమ్ ను నిర్మించారు. నడవడానికి వీలుండేలా దాన్ని ఫుట్ పాత్ గా అభివృద్ధి చేశారు. అయితే ఆ నిర్మాణాన్నంతా ఎదురుగా ఉన్న దుకాణాదారులు ఆక్రమించేశారు. కనీసం వాహనాల పార్కింగ్ కు కూడా పనికి రాకుండా వ్యాపార సామాగ్రి అంతా పెట్టేస్తున్నారు. దీంతో నడవడానికి ఫుట్ పాత్ లేక రోడ్లపైనే నడవాల్సి రావడంతోపాటు వాహనాలను సైతం రోడ్లపైనే పార్కింగ్ చేయాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతోపాటు ప్రమాదాలు జరిగిన సందర్భాలుసైతం ఉన్నాయి. ట్రాఫిక్ కు ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఇటీవల చిరు వ్యాపారులను అక్కడి నుంచి తొలగించారు. పార్కింగ్ స్థలం లేక అక్కడక్కడ వాహనాలు పార్క్ చేస్తున్న వారికి పోలీసులు ఫైన్లు వేస్తున్నారు. అయితే వ్యాపార సముదాయాలకు పార్కింగ్ స్థలం విడిచిపెట్టకుండా..ఉన్న ఫుట్ పాత్ ను సైతం ఆక్రమించి తమ వ్యాపారాలకు సంబంధించి వస్తువులు, హోర్డింగులు పెట్టుకుంటున్న బడా వ్యాపారులను మాత్రం పల్లెత్తు మాట అనే ధైర్యం అధికారులకు, రాష్ట్ర పాలకులకు లేకుండాపోయింది. పేదలపై ప్రతాపం చూపే పాలకులు.. పెద్దలతో భయపడుతున్నారని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు.

మద్దతివ్వని ప్రధాన పార్టీలు

చిరువ్యాపారులకు న్యాయం జరిగేలా పోరాడాల్సిన రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు ఇప్పుడు కనిపించకుండాపోయారు. కలెక్టరేట్ ఎదుట చిరు వ్యాపారులు తెలిపిన నిరసనలో పట్టణస్థాయి నాయకులే కనిపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నాం కాబట్టి ఈ చర్య సర్కారు తీసుకున్నట్లు భావించారేమో.. కాంగ్రెస్ నేతలెవరూ స్పందించడం లేదు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ రేసులో ఉన్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వడం లేదు. ప్రస్తుత పరిస్థితికి కారణం మాజీ మంత్రి జోగురామన్నే అనే ఆరోపణలు వస్తుండడంతో ఆయన కూడా మద్దతుగా మాట్లాడేందుకు ముందుకు రావడం లేదని తెలుస్తున్నది. చిరువ్యాపారులను తొలగించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ ముందు నుంచి ఉన్నది కాబట్టి బీజేపీ మద్దతు వారికి లభించే అవకాశమే కనిపించడం లేదు.

ఆరోపణలు.. ప్రత్యారోపణలు..

ప్రస్తుత దుస్థితిపై వివిధ పార్టీల నేతలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితికి కారణం మాజీ మంత్రి జోగురామన్న అని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని ఆరోపించారు. ఆయన హయాంలోనే పెద్దపెద్ద డివైడర్లు నిర్మించారని, దాని వల్లే చిరు వ్యాపారులకు స్థలం లేకుండాపోయిందని విమర్శించారు. అయితే దీనికి బీఆర్ఎస్ మైనార్టీ నేత సాజిదొద్దీన్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో డివైడర్లు నిర్మించినప్పుడు జహీర్ రంజానీ కూడా గులాబీ పార్టీలోనే ఉన్నారని, మున్సిపల్ వైస్ చైర్మన్ గా వ్యవహరించారని గుర్తు చేశారు. మరి అప్పుడు ఈ డివైడర్ల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రాజీనామా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అయితే కాంగ్రెస్ పార్టీ తరపున చిరు వ్యాపారులకు కాంగ్రెస్ నాయకులు జహీర్ రంజాని, ఖిజర్ పాషా వంటి నాయకుల నుంచి ప్రస్తుతం మద్దతు లభిస్తున్నది. మరోవైపు ఎంఐఎం పట్టణాధ్యక్షుడు నజీర్ సైతం చిరువ్యాపారులకు మద్దతుగా పోరాడుతున్నారు. ఆయన కూడా ప్రస్తుత పరిస్థితికి మాజీ మంత్రి జోగురామన్ననే బాధ్యుడిగా చెబుతున్నారు. ప్రస్తుతం చిరు వ్యాపారులకు కాంగ్రెస్, ఎంఐఎం వంటి పట్టణ స్థాయి నాయకులు మాత్రమే మద్దతు తెలుపుతున్నారు. అయితే త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశముండడంతో చిరు వ్యాపారుల తొలగింపు ప్రభావం ఎలక్షన్స్ పై ఎఫెక్ట్ చూపే అవకాశముంది. కొందరి గెలుపోటములను ప్రభావితం చేసే చాన్స్ ఉంది.

## ఫార్మా కంపెనీ ముసుగులో మత్తు పదార్థాల తయారీ.. అరెస్ట్ చేసిన పోలీసులు

సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్: మహారాష్ట్రలోని సతారా జిల్లా పరిధిలో ఉన్న ఓ ఫార్మా కంపెనీలో అక్రమంగా మత్తు పదార్థం (అల్ప్రాజోలం) తయారు చేస్తున్న ముఠా గుట్టు రట్టు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడించారు. మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. నార్కోటిక్ డ్రగ్ బృందం ఇంటర్ షిప్ ద్వారా మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఉన్న సూర్యప్రభ ఫార్మా ఇండస్ట్రీలో మత్తు పదార్థాన్ని తయారు చేస్తున్నట్లుగా బోధన్ రూరల్ సీఐ విజయబాబు ఆధ్వర్యంలో గుర్తించినట్లు తెలిపారు.

ఇండస్ట్రీ నడుపుతున్న అమరేందర్ సింగ్ దేశ్‌ముఖ్, ప్రసాద్ కడేరి, బయో సిమ్యులెంట్ కంపెనీ యజమాని బాబురావు, అల్ప్రా సోలం కొనుగోలు చేసిన లక్ష్మణ్ గౌడ్, రాశి ట్రేడర్స్ ఫార్మా కంపెనీ నిర్వాకుడు విశ్వనాథ్‌ను పది రోజుల క్రితం అరెస్టు చేసినట్లు తెలిపారు. కోర్టు అనుమతితో వీరిని కస్టడీలోకి తీసుకొని లోతుగా విచారణ చేపట్టగా వీరు తయారుచేసిన అల్ప్రాజోలంను కళ్లు డిపోలకు అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు.




మహారాష్ట్ర నుండి సోలాపూర్ వెళ్లే జాతీయ రహదారి పక్కన నిందితుడు బాబురావుకు సంబంధించిన గోదాములో రూ.3 కోట్ల రూపాయల విలువచేసే 30 కిలోల అల్ప్రజోలంను సీజ్ చేసినట్లు తెలిపారు. అమరేందర్ సింగ్ దేశ్‌ముఖ్ అనే నిందితుడు ఇంట్లో నుండి 12 లక్షల నగదు తోపాటు కారును సీజ్ చేసినట్లు సీపీ పేర్కొన్నారు.

# రైతులపై సర్కారు నిర్లక్ష్యం

**రైతులపై సర్కారు నిర్లక్ష్యం**

**- వారి కష్టాలను పట్టించుకోని రేవంత్ ప్రభుత్వం**

**- కొనుగోలు ప్రక్రియలో అంతులేని జాప్యం**

**- వానలకు తడిసి ముద్దవుతున్న ధాన్యం**

**- వడ్ల కొనుగోళ్లపై సమీక్ష కరువు**

**- కేసీఆర్ పదేండ్ల పాలన.. రాష్ట్ర ప్రజలకు స్వర్ణయుగం**

**- బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి**

సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్: రైతుల కష్టాలపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను గాలికొదిలేయడంతో రైతులు ఆగమాగమవుతున్నారని



పేర్కొన్నారు. రైతులు కన్నీరుమున్నీరవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి కాస్తంతా కూడా కనికరం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. యాసంగి పోయి వానకాలం వచ్చినా ధాన్యం కొనే దిక్కు లేదని పేర్కొన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని పేర్కొన్నారు.

పంట చేతికొచ్చే సమయంలో వడగండ్ల వానలు రైతులను నట్టేట ముంచాయని తెలిపారు. మామిడి పంటలు, కూరగాయలు పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టి ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న పంట కండ్ల ముందే నీటి పాలుకావడంతో రైతు కంట కన్నీరు కారుతున్నదన్నారు. వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని తెలిపారు. 70 శాతం వరకు వడ్లు రాలిపోయిన పరిస్థితి నెలకొన్నదని, మరోపక్క కోసిన పంట కల్లాల్లో నీటిలో మునిగిపోయిందని పేర్కొన్నారు.

పంట పొలాలు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. సిరికొండ, ధర్పల్లి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, ఆర్మూర్, నందిపేట్, డిచ్‌పల్లి, భీమ్‌గల్, కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి, దోమకొండ, భిక్కనూరు, నాగిరెడ్డిపేట్, బాన్సువాడ, జుక్కల్, పిట్లం, నిజాంసాగర్ తదితర మండలాల్లో భారీ వర్షం కురియడంతో పంటలు పూర్తిగా గింజ రాలిపోయిందని, దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు.

ముఖం చాటేసిన అధికారులు

ఎక్కడా కొనుగోలు కేంద్రాలు కనిపించడం లేదని, గన్నీ బ్యాగులకు దిక్కులేదని, ధాన్యం తరలించడానికి లారీలు లేవని తెలిపారు. అధికారులు ముఖం చాటేశారని, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు గ్రామాల్లో తిరిగే పరిస్థితి లేదని పేర్కొన్నారు. 45 రోజులు అయినా కొనుగోళ్లు పూర్తి కాకపోవడం సిగ్గుచేటన్నారు. అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించలేదని, అందాల పోటీల కోసం పదిసార్లు రివ్యూ చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పదేండ్ల పాలన రైతులకు స్వర్ణయుగమని అభివర్ణించారు.

సత్యమేవ జయతే

బుధవారం 28 మే 2025

## మాజీ సర్పంచ్‌లను అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం




సత్యమేవ జయతే - వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన మాజీ సర్పంచ్‌లను అరెస్టులు చేయడమేనా అని మాజీ సర్పంచ్‌ల ఫోరం బచ్చన్నపేట మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేశామని ప్రభుత్వం పేపర్ ప్రకటనకే తప్ప ఇప్పటివరకు గ్రామపంచాయతీలకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్‌కు వచ్చే సర్పంచులను ఎక్కడికి అక్కడ అడ్డుకోవడం, అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు.అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తోందని మండిపడ్డారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, చిన్న పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు మాత్రం బిల్లులు చెల్లించకపోవడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. అరెస్ట్ అయినవారిలో వడ్డేపల్లి మల్లారెడ్డి, కోనేటి స్వామి, ముసిని సునీత రాజు గౌడ్, ఎండీ కలిలా బేగం ఆజాం, తాతిరెడ్డి భవాని శశిధర్ రెడ్డి, పర్వతం మధు ప్రసాద్ తదితరులున్నారు.

## రైతులు సాగులో ఎరువులను తక్కువ వాడాలి : ప్రభాకర్ రెడ్డి



సత్యమేవ జయతే - మహబూబ్ నగర్ మహబూబ్ నగర్: రైతులు ఎరువులు తక్కువ వాడి సాగు ఖర్చు తగ్గించుకోవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో ఎప్పుడు ఒకే రకమైన పంటను వేసుకోవద్దని సూచించారు. పంట మార్పిడి, సేంద్రియ ఎరువులను వాడినట్లయితే నేలసారం పెరిగి మంచి దిగుబడి పొందే అవకాశం ఉంటుందన్నారు.పంటలలో సమగ్ర చీడపీడల యాజమాన్యం వంటి పద్ధతుల గురించి వివరించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాల ఎరువుల రసీదులను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా యాంత్రికరణతో పంటలను సాగు చేసినట్లయితే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని పేర్కొన్నారు. రైతులు ఎప్పుడైనా పంటలు పండించడంలో శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాల మేరకే సాగు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, కళ్యాణి రైతులు ఉన్నారు.

## ధాన్యం బస్తాలు మిల్లులకు వేగంగా తరలించాలి : కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సత్యమేవ జయతే - సూర్యాపేటసూర్యాపేట: ధాన్యం కాంటా వేసిన స్తాలను మిల్లులకి వేగవంతంగా తరలించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని, తిమ్మాపురం-1 ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లారీలను సర్దుబాటు చేసి కొనుగోలు కేంద్రాలకి పంపుతామని, నేడు సాయంత్రం లోపు కాంటా వేసిన బస్తాలను మిల్లులకి తరలించాలని సూచించారు. అకాల వర్షాలకి వడ్లు తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకుని వెంటనే ధాన్యం లారీలకి లోడ్ చేయాలన్నారు.

ఆయా కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి ఎన్ని లోడ్లు తరలించారని నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం ఐకేపీ నుండి 8 వేల క్వింటాలు, తిమ్మాపురం-1 నుండి 16,950 క్వింటాల ధాన్యం మిల్లులకి ఎగుమతి చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డీఎం ప్రసాద్, తాసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ గోపి, సంఘం సభ్యులు, రైతులు ఉన్నారు.

## టీబీ రహిత తెలంగాణ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : డాక్టర్ సంజయ్



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : టీబీ రహిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని నల్లగొండ జిల్లా త్రిపురారం పీహెచ్‌సీ వైద్యుడు మాలోతు సంజయ్ అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో వంద రోజుల టీబీ క్యాంప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామగ్రామాన టీబీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేవలం దగ్గు ఒక్కటే టీబీ లక్షణం కాదని, ఛాతిలో నొప్పి, చెమటతో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, అలసట, నీరసం, గతంలో ఆరోగ్య సమస్యలు, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు రావడం, శరీరంలో ఏ భాగంలోనైనా వాపు రావడం ఇలాంటి లక్షణాలు ఉన్న ఎవరైనా టీబీ పరీక్ష చేయించుకోవాలన్నారు.

టీబీ వ్యాధిపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పట్ట గోపాల్‌రెడ్డి, కమలమ్మ, టీబీ సూపర్‌వైజర్ నాగిరెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ వాసుదేవరెడ్డి, సిబ్బంది నూర్జహాన్, యాదమ్మ, గౌతమి, హైమావతి, నలినికాంత్ పాల్గొన్నారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లుల సమస్యను మంత్రి సీతక్క పరిష్కరించాలి: జేపీసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్

ములుగు : సర్పంచుల పెండింగ్ బిల్లుల సమస్యను మంత్రి సీతక్క వెంటనే పరిష్కరించాలని సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నియంత పాలన నడుస్తున్నదని, ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేయడం కూడా ఒక పాపం అయిపోయిందని మండిపడ్డారు. గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందించాలని సర్పంచుల సంఘం జేఏసీ పిలిపునిచ్చింది. ఈ నేపథ్యంలో సంస్థాన్ నారాయణపురంలో సర్పంచుల ఫోరం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసులు సర్పంచ్‌ల ఇండ్ల వద్ద కాపుగాసి అరెస్టు చేయడం చాలా దురదృష్టకరమని అన్నారు. శాంతియుతంగా గాంధీ మార్గంలో పెండింగ్ బిల్లుల పరిష్కారం చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా పరిష్కారం చేయకపోవడంతోపాటు సర్పంచులను అర్ధరాత్రి అరెస్టు చేసి నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని చెప్పారు. ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేయడం కూడా ఒక పాపమైపోయిందని, రాష్ట్రంలో నియంత పాలన నడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతోమంది సర్పంచులు అభివృద్ధి




పనులు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్ది అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుని మరణిస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూ.153 కోట్లు విడుదల చేస్తున్నామని చెప్పిన సర్పంచులకు పెండింగ్ బిల్లులు అందలేదు. కేవలం కాంట్రాక్టర్లకు ఎస్‌డీఎఫ్ బిల్లులు విడుదల చేసి, వాటిని సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేశామని చెప్పుకోవడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు స్టేట్ ఫైనాన్స్ ఎస్ఎఫ్‌సీ నిధులు ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కారం చూపకపోవడంతోపాటు అరెస్టులు చేయడం సిగ్గుమాలిన చర్య అని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క పెండింగ్ బిల్లులపై సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ.. జూన్ నుంచి నిర్వహణ



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్: సుల్తానాబాద్ రూరల్, మే 27: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి రంగాలకు సంబంధించిన నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ సిహెచ్ గిరిజ అన్నారు.

ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గరేపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ గిరిజ మాట్లాడుతూ.. పదవ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న గురుకుల విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు.

ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో యుఎన్ ఎక్ట్ సంస్థ ఆధ్వర్యంలో 90 గంటలు తరగతి గదిలో ప్రత్యక్షంగా, 75 గంటలు సెల్ఫ్ లర్నింగ్ విధానంలో శిక్షణ ఉంటుందన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, లైవ్ స్కిల్స్, జీవన నైపుణ్యాలు, హెచ్‌ఆర్ సంబంధిత విషయాల్లో స్కిల్స్, ఇంటర్వ్యూ అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు.

జూన్ మూడో వారం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఆసక్తిగల పూర్వ విద్యార్థులు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను కలిసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్: రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకొని శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా సోదరుభావంతో పండుగను జరుపుకోవాలని రెంజల్ తాసిల్దార్ శ్రవణ్ కుమార్, ఎస్ఐ చంద్రమోహన్ మండల ప్రజలకుసూచించారు. మంగళవారం మండలంలోని సాటా పూర్ గ్రామం రైతు వేదిక భవనంలో మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవ వధ చట్టాన్ని పక్కాగా అమలు జరిగాలా అందరు సహకరించాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అధికారులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.


## ఫార్మా కంపెనీ ముసుగులో మత్తు పదార్థాల తయారీ.. అరెస్ట్ చేసిన పోలీసులు




సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్: మహారాష్ట్రలోని సతారా జిల్లా పరిధిలో ఉన్న ఓ ఫార్మా కంపెనీలో అక్రమంగా మత్తు పదార్థం (అల్ఫ్రాజోలం) తయారు చేస్తున్న ముఠా గుట్టు రట్టు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడించారు. మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. నార్కోటిక్ డ్రగ్ బృందం ఇంటర్ షిప్ ద్వారా మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఉన్న సూర్యప్రభ ఫార్మా ఇండస్ట్రీలో మత్తు పదార్థాన్ని తయారు చేస్తున్నట్లుగా బోధన్ రూరల్ సీఐ విజయబాబు ఆధ్వర్యంలో గుర్తించినట్లు తెలిపారు.ఇండస్ట్రీ నడుపుతున్న అమరేందర్ సింగ్ దేశ్‌ముఖ్, ప్రసాద్ కదేరి, బయో సిమ్యులెంట్ కంపెనీ యజమాని బాబురావు, అల్ఫ్రా సోలం కొనుగోలు చేసిన లక్ష్మణ్ గౌడ్, రాశి ట్రేడర్స్ ఫార్మా కంపెనీ నిర్వాకుడు విశ్వనాథ్‌ను పది రోజుల క్రితం అరెస్టు చేసినట్లు తెలిపారు. కోర్టు అనుమతితో వీరిని కస్టడీలోకి తీసుకొని లోతుగా విచారణ చేపట్టగా వీరు తయారుచేసిన అల్ఫ్రాజోలంను కల్లు డిపోలకు అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు.

మహారాష్ట్ర నుండి సోలాపూర్ వెళ్లే జాతీయ రహదారి పక్కన నిందితుడు బాబురావుకు సంబంధించిన గోదాములో రూ.3 కోట్ల రూపాయల విలువచేసే 30 కిలోల అల్ఫ్రజోలంను సీజ్ చేసినట్లు తెలిపారు. అమరేందర్ సింగ్ దేశ్‌ముఖ్ అనే నిందితుడు ఇంట్లో నుండి 12 లక్షల నగదు తోపాటు కారును సీజ్ చేసినట్లు సీపీ పేర్కొన్నారు.

## వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ గుండెపోటుతో కన్నుమూత



సత్యమేవ జయతే - వైర వైరా : వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణోత్ మదన్‌లాల్ కన్నుమూశారు. నాలుగు రోజుల క్రితం అస్వస్థతకు గురైన ఆయన హైదరాబాద్ ఏఐజీ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఈక్రమంలో మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. గతవారం ఖమ్మంలోని ఆయన నివాసంలో వాంతులు, విరేచనాలు కావడంతో కుటుంబ సభ్యులు స్థానిక దవాఖానలో చేర్పించారు. అయితే మెరుగైన వైద్యం కోసం ఏఐజీ హాస్పిటల్‌కు తరలించగా పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మదన్ లాల్ మృతితో వైరా నియోజకవర్గ వ్యాప్తంగా విషాదఛాయలు నెలకొన్నాయి. పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్, ఇతర పార్టీల నాయకులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ తరపున వైరా నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018, 2023 ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. దీంతో వైరా బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్నారు.

## తూటికుంట్లలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం: పలు అనారోగ్య సమస్యలతో వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొంది సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫార్సు మేరకు మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు టెలీ కమ్యూనికేషన్ సభ్యుడు ఉమ్మనేని కృష్ణ, డాక్టర్.కోట రాంబాబు మంగళవారం పంపిణీ చేశారు. బోనకల్లు మండలం తూటికుంట్ల గ్రామంలో వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు రూ.11 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ తుళ్లూరి లక్ష్మీనారాయణ, నల్లమోతు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేశ్వరరావు, కన్నేటి సురేశ్, గొడుగు కృష్ణ, బోయినపల్లి మురళి, సాదినేని రాంబాబు, బండి వెంకటేశ్వర్లు, చంద్ర వెంకట్రావు, నర్సయ్య శాస్త్రి, చిగులుపాటి కృష్ణ, గాలి కృష్ణ, తుళ్లూరి రామయ్య, కమతం లక్ష్మయ్య, తుళ్లూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మృతిపట్ల కేటీఆర్ దిగ్భ్రాంతి



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్: ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రారంభించారు. వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం కలిగించాలన్నారు. మదన్‌లాల్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ గుండెపోటుతో కన్నుమూశారు. గతవారం తీవ్ర అస్వస్థతకు గురైన ఆయన హైదరాబాద్ ఏఐజీ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. నాలుగు రోజుల క్రితం వాంతులు, విరేచనాలు కావడంతో కుటుంబ సభ్యులు ఆయనను స్థానిక దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఏఐజీకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు బంధువులు వెల్లడించారు.

2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ తరపున వైరా నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018, 2023 ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. దీంతో ప్రస్తుతం ఆయన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జిగా ఉన్నారు.

## రోడ్డుపై ధాన్యం తగలబెట్టి నిరసన తెలిపిన రైతులు



సత్యమేవ జయతే – వరంగల్ రూరల్

వరంగల్ రూరల్ : కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. అప్పులు చేసి పంటలు పండిస్తే కొనుగోళ్లు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుండటంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రం సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహించిన రైతులు రోడ్డు పైన ధాన్యం తగలబెట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం బూరుగుమల్ల గ్రామంలో చోటు చేసుకుంది.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి రోజులు గడుస్తున్నా కాంటాలు నిర్వహించక పోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. ఆరుగాలం కష్టపడి పండిస్తే అధికారుల నిర్లక్ష్యంతో వర్షార్పణం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఈ 28న పట్టుబడిన వాహనాలకు వేలం




సత్యమేవ జయతే – దేవరకొండ దేవరకొండ : దేవరకొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు ఈ నెల 28న బుధవారం ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. కార్యాలయ ప్రాంగణంలో జరిగే ఈ వేలం పాటకు ఆసక్తి గలవారు బైక్‌లకు రూ.10 వేలు, నాలుగు చక్రాల వాహనం కోసం రూ.30 వేల ధారావత్ చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. వాహనం దక్కించుకోని వారికి డిపాజిట్ తిరిగి చెల్లించనున్నట్లు చెప్పారు. బుధవారం ఉదయం 8 గంటలకు ధరావత్ అమౌంట్ చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు.. కాంగ్రెస్ దిగజారుడుతనానికి నిదర్శనం : మెతుకు ఆనంద్

సత్యమేవ జయతే – వికారాబాద్ వికారాబాద్ : ఫార్ములా–ఈ కారు రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఈ నెల 28న విచారణకు రావాలని ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్ మంగళవారం ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

అమెరికాలోని డాలస్‌లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొంటారన్నారు. అలాగే లండన్‌లో జరిగే పలు కీలక కార్యక్రమాల్లో కూడా ఆయన పాల్గొననున్నారని తెలిపారు. ఈ నెల 30న లండన్‌లో జరిగే ఇండియా వీక్ 2025లో కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం చేయనున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ కేటీఆర్ పర్యటన ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నదని%ొ% ఇది చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా సరే అక్కడ జరిగే పార్టీ కార్యక్రమాలను



ఆపడానికి కేటీఆర్ పర్యటనను రద్దు చేయాలని కుట్రపూరితంగా

ఏసీబీ నోటీసులు జారీ చేసిందని మండి పడ్డారు. ఇప్పటికే ఒకసారి కేటీఆర్‌ను ఏసీబీ ప్రత్యేక బృందం సుదీర్ఘంగా విచారించిందని%ొ% ఇది పూర్తిగా డమ్మీ కేసు అని తేలిపోయిందన్నారు. అయినప్పటికీ ఇలాంటి సమయంలో ఎసిబి నోటీసులు జారీ చేయడం ద్వారా కేసు పూర్తిగా రాజకీయ వేధింపుల కోసమే పెట్టినట్టుగా మరోసారి స్పష్టమవుతుందని అన్నారు. ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి, ప్రజలకు సమాధానం చెప్పలేక, బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. అక్రమంగా కేసులను నమోదు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులను భయపెట్టలేరని గుర్తుపెట్టుకోవాలని తెలియజే శారు. కేటీఆర్కి మరోసారి ఎసిబి నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు

## సింగరేణి జాగృతి ఆవిర్భావం.. బహుజనులు, యువతకు ప్రాధాన్యం కల్పిస్తామన్న కవిత

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భవించింది. ఇవాళ తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు.

సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించినట్లు పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్దరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను



కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి



ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ నిర్భంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు : నిరంజన్ రెడ్డి

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్భంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని ఆయన హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జాతీయ అంశాల మీద అనేకసార్లు స్పందించారు.. ఆదానీ బొగ్గు విషయంలో గానీ, ఢిల్లీ నిరసనలో మరణించిన ఉత్తర భారత రైతుల కుటుంబాలను ఆదుకున్నది కేసీఆర్ మాత్రమే.. ఈ తరంతో పాటు, భవిష్యత్ తరాలకు ఇప్పుడున్న పరిస్థితులకన్నా మెరుగైన జీవనం లభించే విధంగా పాలకుల చర్యలు ఉండాలి.. లేకుంటే చరిత్రలో వారికి స్థానం ఉండదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వ వైఫల్యాలు అన్ని మీడియా సంస్థల వార్తలతోనే తేలిపోయింది. అయినప్పటికి ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. యాసంగి కోతలు పూర్తయి వానాకాలం వచ్చినప్పటికి నెలల తరబడి కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతుంది. ధాన్యం కొనుగోళ్లలో



అడ్డగోలుగా కోతలు విధిస్తున్నా రైతుల అభ్యంతరాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. మిల్లర్లను ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోమంటున్నారు.. సీఎం ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదు అంటే అసలు పాలన మీద పట్టుందా..? ప్రశ్నించిన వారిని దబాయిస్తున్నారు.. వారి మీద కేసులు పెట్టి వేధిస్తున్నారు. ప్రభుత్వ నిర్భంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

కేసీఆర్ పాలనలో రైతులను వ్యవసాయం విషయంలో, పంటల సాగు విషయంలో ఇక్కడి వాతావరణ పరిస్థితులు వివరించి పంటల మార్పిడిని ప్రోత్సహించాం. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ వంటి పంటల సాగును ప్రోత్సహించాం. 60 లక్షల ఎకరాలలో వరి సాగు నుండి 20 లక్షల వరకు ఇతర పంటల వైపు మల్లాలని చైతన్యం చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో 35, 40 వేలు ఎకరాలలో ఉన్న ఆయిల్ పామ్ సాగును 2 లక్షల ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగును పెంచాం. వంట నూనెల కోసం దిగుమతుల మీద ఆధారపడకుండా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తే లక్ష కోట్ల వరకు ఆదా అవుతుందని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాం. ఈ దేశ విశాల ప్రయోజనాల కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అన్న అంశాలను కేంద్రానికి వివరించాం. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆపరేషన్ కగార్ ఆపి మావోయిస్టులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు.

## ప్రభుత్వ నిర్భంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు : నిరంజన్ రెడ్డి

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్భంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని ఆయన హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జాతీయ అంశాల మీద అనేకసార్లు స్పందించారు.. ఆదానీ బొగ్గు విషయంలో గానీ, ఢిల్లీ నిరసనలో మరణించిన ఉత్తర భారత రైతుల కుటుంబాలను ఆదుకున్నది కేసీఆర్ మాత్రమే.. ఈ తరంతో పాటు, భవిష్యత్ తరాలకు ఇప్పుడున్న పరిస్థితులకన్నా మెరుగైన జీవనం లభించే విధంగా పాలకుల చర్యలు ఉండాలి.. లేకుంటే చరిత్రలో వారికి స్థానం ఉండదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వ వైఫల్యాలు అన్ని మీడియా సంస్థల వార్తలతోనే తేలిపోయింది. అయినప్పటికి ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. యాసంగి కోతలు పూర్తయి వానాకాలం వచ్చినప్పటికి నెలల తరబడి కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతుంది. ధాన్యం కొనుగోళ్లలో



అడ్డగోలుగా కోతలు విధిస్తున్నా రైతుల అభ్యంతరాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. మిల్లర్లను ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోమంటున్నారు.. సీఎం ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదు అంటే అసలు పాలన మీద పట్టుందా..? ప్రశ్నించిన వారిని దబాయిస్తున్నారు.. వారి మీద కేసులు పెట్టి వేధిస్తున్నారు. ప్రభుత్వ నిర్భంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

కేసీఆర్ పాలనలో రైతులను వ్యవసాయం విషయంలో, పంటల సాగు విషయంలో ఇక్కడి వాతావరణ పరిస్థితులు వివరించి పంటల మార్పిడిని ప్రోత్సహించాం. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ వంటి పంటల సాగును ప్రోత్సహించాం. 60 లక్షల ఎకరాలలో వరి సాగు నుండి 20 లక్షల వరకు ఇతర పంటల వైపు మల్లాలని చైతన్యం చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో 35, 40 వేలు ఎకరాలలో ఉన్న ఆయిల్ పామ్ సాగును 2 లక్షల ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగును పెంచాం. వంట నూనెల కోసం దిగుమతుల మీద ఆధారపడకుండా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తే లక్ష కోట్ల వరకు ఆదా అవుతుందని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాం. ఈ దేశ విశాల ప్రయోజనాల కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అన్న అంశాలను కేంద్రానికి వివరించాం. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆపరేషన్ కగార్ ఆపి మావోయిస్టులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు.

## అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్.. అవినీతిలో మాత్రం అద్భుత ప్రగతి సాధిస్తున్నది: మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

సత్యమేవ జయతే – సూర్యాపేట సూర్యాపేట : కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మాజీ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. అవినీతి విషయంలోనే అద్భుత ప్రగతి సాధిస్తున్నదని ధ్వజమెత్తారు. అన్ని శాఖల్లో కమీషన్లే వారి ఎజెండా అని మండిపడ్డారు. ఏ మంత్రి ఎంత సంపాదించాలి, సీఎం సీటుకు ఎట్లా పోటీపడాలన్న సోయి తప్ప మరొకటి లేదన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి దోచుకునే విషయంలో పోటీపడుతున్నారని చెప్పారు. సూర్యాటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్‌కు మరోసారి నోటీసులు, సిరిసిల్ల క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ మూకల దాడిని ఖండించారు. ప్రశ్నిస్తున్న వాళ్లకు నోటీసులు ఇప్పించి బయపెట్టాలని చూస్తున్నారు. నేషనల్ హెరాల్డ్ చార్జిషీట్‌లో రేవంత్ పేరును ఈడీ పేర్కొన్నప్పటికీ.. మోదీని కలవడానికి వెళ్లాడంటేనే ఆయన బుద్ధి అర్ధమవుతుంది. దీనినిబట్టి రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ దోస్తీ ఎట్లుందో తెలుస్తుంది. రేవంత్ చిల్లర చేష్టలతో రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తున్నాడు. అందాల పోటీలతో ప్రపంచం ముందు తెలంగాణ పరువు తీసిండు. కేటీఆర్‌కు నోటీసులిస్తే బయపడతామనుకుంటున్నారా?. ఆ నాడు కేటీఆర్ స్వయంగా 8 గంటలు కూర్చుని చెప్పిన విషయం మీకు గుర్తుకులేదా.ప్రపంచ వ్యాప్తంగా కేటీఆర్ క్రేజ్ పెరుగుతుందని రేవంత్ ఏడుస్తున్నది. తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఇతర దేశాల ఆహ్వానం మేరకు



వెళ్తున్నాడని తట్టుకోలేక పోతున్నారు. వాటికీ హాజరుకాకుండా ఆపాలనే అక్కసుతోనే నోటీసులు ఇచ్చారు. నోటీసులతో చిల్లర డ్రామాలు చేస్తూ మరింత నవ్వుల పాలవుతున్నారు. చిల్లర రాజకీయాలతో బీఆర్ఎస్ కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయలేరు. 18 నెలలైనా ఇంకా బీఆర్ఎస్ మీద ఏడుపు తగ్గలేదు. కేసీఆర్ కాళేశ్వరం ఎందుకు కట్టిండో కాంగ్రెస్‌కు అవగాహన లేదు. మన నీళ్లను చంద్రబాబు తీసుకెళ్తుంటే సోయిలేదు. చిల్లర చేష్టలు మానుకొని ఇకనైనా అభివృద్ధిపై దృష్టి సారిస్తే మంచిది.

– సిరిసిల్ల ఘటన చిల్లర చేష్ట.. ప్రోటోకాల్ చూడాల్సిన బాధ్యత ఆఫీసర్ల పని. కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ చిల్లర మూకలకు ఏంపని. కేటీఆర్ క్రేజ్ ఖండాతరాలకు వ్యాపించింది. ఆ ఏడుపుతోనే తమ నాయకుడిపై చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పనికిమాలిన చర్యలతో మరింత అభాసుపాలవుతున్నది. రేవంత్ బాసులనే తరిమికొట్టి తెలంగాణ తెచ్చినోళ్ళం. ఆయన చిల్లర చేష్టలకు భయపడతామా. తస్మాత్ జాగ్రత్త.. ఒళ్ళు దగ్గర పెట్టుకుని పనిచేయండి’ అని కాంగ్రెస్ నాయకులను జగదీశ్ రెడ్డి హెచ్చరించారు.

# ఉస్మానియా దవాఖానలో తాగునీటి కోసం



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో రోగులు, సిబ్బంది తాగునీటి అవసరాన్ని తీర్చేందుకు ఆర్వోప్లాంట్‌ను ప్రారంభిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ సహాయ్ అన్నారు. దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ సహకారంతో దవాఖానలోని ఎనిమిది ప్రాంతాలలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రారంభించిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోగులు, వారి సహాయకులు, దవాఖాన సిబ్బందికి స్వచ్ఛమైన తాగునీటిని అందించే ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్ ముందుకు రావడం అభినందనీయమన్నారు.హాస్పిటల్‌లోని వివిధ ప్రదేశాలలో ఉన్న రోగులు, వారి సహాయకులు, సిబ్బందికి తాగునీటి అవసరాన్ని తీర్చేందుకు ఓటీ కాంప్లెక్స్, మార్చురీ, ఎన్‌పీఆర్ బ్లాక్, నర్సింగ్ స్కూల్ సమీపంలోని జనరల్ పేషెంట్స్ వెయిటింగ్ ఏరియా, టీబీ క్లినిక్ జెన్ పబ్లిక్ ఏరియా, ఓపీ బిల్డింగ్ సెకండ్ ఫ్లోర్, కులీకూత్‌బ్‌షాహీ బిల్డింగ్ వద్ద ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దవాఖాన ఆర్ఎంవోలు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాకు అన్యాయం చేస్తామంటే సహించేది లేదు.. రైతన్నల ఆగ్రహం



సత్యమేవ జయతే – శామీర్‌పేట

షామీర్‌పేట్: ధాన్యం కొనుగోలు విషయంలో అన్యాయం చేస్తే సహించేంది లేదని రైతన్నలు హెచ్చరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేయకపోవడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్తా వడ్లకు 42 కిలోలు తూకం వేస్తామని, ఏ గ్రేడ్ వడ్లకు బీ గ్రేడ్‌లో ధరలో డబ్బులు చెల్లిస్తానని చెప్పడంతో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంలో బస్తా ధాన్యానికి 41 కిలోలుగా తూకం వేసే నిర్వాహకులు రైస్ మిల్లర్లు ఒప్పుకోకపోవడంతో, 42 కిలోలు తూకం వేస్తామని, ఏ గ్రేడ్ వడ్లకు బీ గ్రేడ్ ధర చెల్లిస్తామని చెప్పారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా బస్తా వడ్లకు 41 కిలోలు తూకం వేస్తుండగా ఈ సంవత్సరం 42 కిలోలు తీసుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. 42 కిలోలు తీసుకోవడంతో సరికాదని తమ వడ్లకు బీ గ్రేడ్ ధర చెల్లస్తానడం సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైని అధికారులు స్పందించి తమ వడ్లను సరైన ధరకి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా వాహనాలు నిలిచిపోవడంతో వాహనాలకు కిరాయి చెల్లించాల్సి వస్తుందని, వెంటనే కొనుగోలు కేంద్రం వద్ద నిలిచిపోయిన వడ్లకు తూకం వేసి కొనుగోలు చేయాలని కోరారు. ఈ విషయంపై నిర్వాహకులను సమాచారం కోరగా మేడ్చల్ జిల్లాలోనే ఈ సమస్య ఉందని జిల్లాలోని రైస్ మిల్లర్ల వద్ద కేటాయింపులు పూర్తి కావడంతో యాదాద్రి జిల్లాకు ధాన్యం పంపించడం జరుగుతుందన్నారు. యాదాద్రి రైస్ మిల్లర్ల నిబంధనలపై జిల్లా సహాయక సంఘం అధికారికి సమాచారం ఇవ్వడంతో తూకం వేయడం కొనుగోలు చేయడం కొంత సమయం నిలిపివేయాలని ఆదేశించినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాకు ధాన్యం పంపించడానికి అనుమతులు రాగానే కొనుగోళ్లు ప్రారంభిస్తామని తెలిపారు.

## గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



సత్యమేవ జయతే – ఆదిలాబాద్

ఆదిలాబాద్ : గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా నూతన పంచాయతీ అధికారి రమేష్ అన్నారు. నూతన పంచాయతీ అధికారిగా సోమవారం బాధ్యతలు చేపట్టగా మంగళవారం తాంసి మండలంలోని హస్నాపూర్, పొన్నారి, కప్పర్ల గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుధ్య పనులను, నర్సరీ,సెగ్రిగేషన్ షెడ్,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రికార్డులను పరిశీలించారు.

అనంతరం మండల కేంద్రానికి వచ్చిన ఆయనకు ఎంపీడీవో కార్యలయంలో పూల మొక్కను అందజేసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్ రెడ్డి, ఎంపివో రామ లింగయ్య, పంచాయతీ కార్యదర్శులు గంగన్న, కార్తిక్, సంధ్య, లావణ్య రెడ్డి, నరేష్, హమీద్, విజయ కనక దుర్గ, సుమతి తదితరులు పాల్గొన్నారు.

## బంట్వారం నూతన ఎస్సైని కలిసిన ఎం ఆర్పీ ఎస్ నాయకులు.




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా :వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన, ఎస్ ఐ విమలను కలిసిన ఎం ఆర్ పీ ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పీ,ఎస్ ఇంచార్జి భరత్ కుమర్, ఎం ఆర్ పీ ఎస్ మండల అధ్యక్షులు పెద్ద శ్రీశైలం, మరియు శ్రీనివాస్ బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..మంగళవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆసుపత్రి నిర్వహణ, మౌలిక వసతులు కల్పన తదితర అంశాలపై వైద్య అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆసుపత్రి నిర్వహణ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వం ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రోగులకు సౌకర్యవంతంగా ఉండేలా కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోజులకు ఆలా అధికంగా ఉండే విధంగా ఆవరణలో మంచి మొక్కలతో సుందరీకరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి బ్లాక్ లో అందుబాటులో ఉండే వివిధ విభాగాల వైద్యుల వివరాలు ఉండే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారుల సూచించారు. చిన్న చిన్న సమస్యలతో రోగులకు అసౌకర్యం కల్పించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో కావలసిన సౌకర్యాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులలో బ్లాక్ ల వారీగా ప్రతి గదికి (సంఖ్య) నంబరింగ్ చేయాలని కలెక్టర్ అధికారులు సూచించారు. ఆస్పత్రుల్లో గోడల పైన పోస్టర్లను ప్రదర్శించకుండా ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారుల సూచించారు. పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉన్న మార్చురీ (శవాల గది) ని విస్తీర్ణం చేసి మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ ఇఇ ఉమేష్ ను ఆదేశించారు. ఏరియా ఆసుపత్రికి పూర్తిగా శుభ్రం చేసి వైట్ వాష్ చేయించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రిలోని పరిసరాలను అదేవిధంగా వివిధ విభాగాల గదులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ తో పాటు వైద్య కళాశాల ప్రిన్సిపల్ మల్లిఖార్జున్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామచందర్ రావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనంద్, వైద్య అధికారులు ఉన్నారు.

## సబ్సిడీపై జీలుగ విత్తనాలు : షాద్ నగర్ వ్యవసాయ శాఖ



సత్యమేవ జయతే – షాద్ నగర్‌షాద్ నగర్: వర్షాకాల పంటల సాగుకు సంబంధించి రైతులకు పచ్చిరొట్ట ఎరువులను సబ్సిడీపై ఇవ్వనున్నట్లు షాద్ నగర్ వ్యవసాయ శాఖ ఇంచార్జి ఏడీఏ నిశాంత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. క్వింటాల్ రూ. 14250ఉండగా 50శాతం సబ్సిడీతో రూ. 7125లకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 30 కేజీల పచ్చిరొట్ట ఎరువులకు గాను రైతులు రూ.2137.50లను చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ పచ్చిరొట్ట ఎరువులు అవసరమైన రైతులు పట్టా పాస్ బుక్ తో పట్టణంలోని కేశంపేట్ రోడ్ లో గల ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం-2లో సంప్రదించి 30 కేజీల బ్యాగ్ కు గాను రూ.2137.50చెల్లించి తీసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వియం చేసుకోవాలని కోరారు.

రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు షాబాద్ మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశం మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. షాబాద్ సహకార సంఘం కార్యాలయంలో ఈ వానకాలం సీజన్ కు సంబంధించి 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె(జీలుగ)విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. షాబాద్ మండలానికి 75 క్వింటాళ్లు జీలుగ విత్తనాలు వచ్చినట్లు తెలిపారు. 30 కిలోల జీలుగ విత్తనాల బస్తా మొత్తం ధర రూ.4275 ఉండగా, 50 శాతం ప్రభుత్వ సబ్సిడీ పోగా, రైతు రూ. 2137 చెల్లించాలన్నారు. మండలంలో జీలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని వచ్చి విత్తనాలు తీసుకోవాలని కోరారు. 28వ తేదీ నుంచి జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బకాయిలు చెల్లించాలని అడిగితే.. మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్




సత్యమేవ జయతే – హుస్నాబాద్‌హుస్నాబాద్ : గ్రామ పంచాయతీలో చేసిన పనులకు సంబంధించిన బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని హుస్నాబాద్ పోలీసులు పలువురు మాజీ సర్పంచులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.

ఇవాళ ఉదయం నుంచి గ్రామాలకు వెళ్లిన పోలీసులు మాజీ సర్పంచులను హైదరాబాద్ వెళ్లకుండా అడ్డుకొని హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామ అభివృద్ధి కోసం చేపట్టిన పనులకు సంబంధించిన బకాయిలను చెల్లించాలని న్యాయంగా అడిగితే పోలీసులు వెళ్లకుండా అడ్డుకోవడమేమిటని మాజీ సర్పంచులు ప్రశ్నించారు. వారంతా ప్రభుత్వ తీరును నిరసించారు.

తమ బకాయిలను చెల్లించి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వంగ వెంకటరామిరెడ్డి, బత్తుల శ్రీనివాస్, బత్తిని సాయిలు తోపాటు పలువురు ఉన్నారు.

## జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.. గులాబీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్: జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అన్ని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాలతో పాటు నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలి అని పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరపాలని సూచించారు. 14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జూన్ 2వ తేదీన పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనా చారి పాల్గొని జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

అలాగే తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాలను ఎగరేసి సంబరాలు జరపాలని కోరారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాలలో జాతీయ పతాకంతో పాటు గులాబీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అవతరణ సంబరాలను ప్రజలతో కలిసి జరుపుకోవాలని అన్నారు. అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారం అయిందని గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సర్కార్ కు కూడా దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతు బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభంలా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని కేటీఆర్ స్పష్టం చేశారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 29న తాండూరులో నిర్వహించే జాబ్ మేళాను విజయవంతం చేయాలి.





వికారాబాద్. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.

మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈనెల 29న తాండూర్ లో నిర్వహించే జాబ్ మేళా పై తాండూరు శాసన సభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి తో కలిసి జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ... నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో ఉపాధి కల్పన, మార్కెటింగ్ మిషన్ (ఇజీఎంఎం) ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ను నిర్వహించడం జరుగుతుందన్నారు. 52 పారిశ్రామిక రంగాల్లో 11 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 29న తాండూర్ లో నిర్వహించే జాబ్ మేళాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని జాబ్ మేళాకు విచ్చేసే నిరుద్యోగులకు మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు.

తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సంకల్పం మేరకు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో తాండూర్ లోని వినాయక కన్వెన్షన్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు సమాచారాన్ని చేర వేసేందుకు అధికారుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. జాబ్ మేళాలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా స్టాల్లను ఏర్పాటు చేసి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ సమన్వయ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, ఇజీఎంఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణన్, జెడిఎం సతీష్, తాండూర్ సిడిపిఓ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహరెడ్డి, ఎంపీడీవోలు, ఎంపిఓలు పాల్గొన్నారు.

# ఈనెల 30న వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు. ఆర్ వెంకట్ రాములు..



ఈనెల 30న వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు. ఆర్ వెంకట్ రాములు..సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కర్షకులకు పేదలకు ఇచ్చిన హామీల అమలు చేయాలని ఇల్లు స్థలాలు ఇవ్వాలని ఉపాధి హామీ పెండింగ్ బిల్లును వెంటనే ఇవ్వాలని, భూ సమస్యలు, రేషన్ కార్డు సమస్యలు కరెంటు మంచినీళ్ళ సౌకర్యం మున్సిపల్ పట్టణంలో పెండింగ్ లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని,ఈనెల 30 చలో కలెక్టర్ జయప్రదం చెయ్యండి.నేడు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వికారాబాద్ జిల్లా కమిటీ సమావేశం బి చంద్రయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధి కూలీలకు 8 ఎనిమిది వారాల పెండింగ్ డబ్బులు ఉన్నాయి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కరువైనవి, ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలి పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కరించాలి ఆర్ మహిపాల్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గ్రామాల్లో కరెంటు మంచినీళ్లు రోడ్ల సౌకర్యం కల్పించాలని పెండింగ్లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని మున్సిపల్ కేంద్రాల్లో మండల కేంద్రాల్లో పేరుకుపోయిన పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 30న రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా వికారాబాద్ కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు రైతులు కార్మికులు పేదలు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ వెంకటయ్య చంద్రయ్య సతీష్ శ్రీనివాసు బుగ్గప్ప సుదర్శన్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : సజ్జనార్




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాలను దశల వారీగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని టీజీఎస్ఆర్టీసీ కళాభవన్‌లో రాష్ట్రస్థాయి ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు సభ్యులతో యాజమాన్యం మంగళవారం సమావేశమైంది. ఈ సమావేశానికి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఆయన వెల్ఫేర్ బోర్డు సభ్యుల నుంచి సూచనలు, సలహాలను స్వీకరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. నిబద్ధతతో పనిచేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్‌మెంట్‌తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన 2,350 మంది సిబ్బంది కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామని వివరించారు. మెడికల్ అన్ ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలిచ్చామని వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగికి హెల్త్ టెస్ట్ లు చేశామని, ఫలితంగా 726 మంది ఉద్యోగులకు, 184 మంది ఉద్యోగుల జీవిత భాగస్వామ్యులను ప్రాణాప్రాయం నుంచి సంస్థ కాపాడిందని గుర్తు చేశారు.

మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన పనిభారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతుంటే.. కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని సజ్జనార్ తెలిపారు. ఆర్టీసీలో 3,036 రెగ్యులర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, సాంకేతిక కారణాల వల్ల నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియమాకాలు కచ్చితంగా జరుగుతాయని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా.. ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని చెప్పారు. ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని అన్నారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వెనుక ఉద్యోగుల, సంస్థ ప్రయోజనాలే ఉంటాయో తప్ప.. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవని అన్నారు. ప్రతి నిర్ణయం చాలా పారదర్శకంగానూ, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటుందని వివరించారు. యాజమాన్యానికి, సిబ్బందికి వెల్ఫేర్ బోర్డు సభ్యులు అనుసంధానకర్తల్లాగా పనిచేయాలని సూచించారు. ప్రతి సమస్యను పై అధికారుల దృష్టికి స్వేచ్ఛగా తీసుకురావాలన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర ముఖ్యమంత్రి






సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా :అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, వ్యవసాయం మరియు ఋతుపవన సంసిద్ధత పై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి పేదవారికి అందేలా చూడాలన్నారు. రుతుపవనాలు ముందుగానే రావడం వల్ల అకాల వర్షాలు కురియడం వల్ల మరి ధాన్యం తడిసే ప్రమాదం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రైతులకు కూడా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. భూభారతి చట్టమే కాదు ప్రజల చుట్టమని ముఖ్య మంత్రి తెలిపారు. భూభారతి చట్టంపై రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న వాటికి సంబంధించి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ ఇళ్లను ప్రజలు సందర్శించేలా చూడాలని ఆయన తెలిపారు.జిల్లా ఇంచార్జి మంత్రులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్య మంత్రి సూచించారు.

జిల్లా కలెక్టర్ లు, జిల్లా స్థాయి అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యల ప్రదకారంలో పరిష్కారంలో తమ పనితనాన్ని నిరూపించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

వర్షాలు కురిసే సమయంలో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు.

జిల్లా కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, ఇంచార్జ్ డిసిఎస్ఓ తూక్యా నాయక్, డిఎంసిఎస్ రాము, డిసిఓ నాగార్జున, డిఎంఓ సారంగపాణి హౌసింగ్ పిడి కృష్ణయ్య, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, సిపిఓ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పననే మనోహర్ రెడ్డి లక్ష్యం ఈనెల 29న జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాణిక్ రావు



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగ సంకల్పనే భుయ్యాని మనోహర్ రెడ్డి లక్ష్యమని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాణిక్యరావు అన్నారు.తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు గొప్ప సువర్ణ అవకాశంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో ఈనెల 29న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే మెగా జాబ్ మేళాను తాండూర్ నియోజకవర్గం నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగంచేసుకోవాలని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మండల్ కురువ సంఘం ఉపాధ్యక్షుడు మాణిక్ రావు అన్నారు. ఈ సందర్భంగా మాణిక్యరావు మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాను తెలంగాణ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈ జీ ఎం ఎం) సహకారంతో 50 కంపెనీలతో దాదాపుగా పది వేల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో విద్యా అర్హతగా పది,ఇంటర్,డిగ్రీ , పీజీ, బిటెక్ చదువుకున్న నిరుద్యోగులకు మార్కెటింగ్, ఐటీ, బ్యాంకింగ్, నర్సింగ్ తదితర రంగాలలో ఉద్యోగం కల్పిస్తారని తెలియజేశారు. ఈ అవకాశంతో నిరుద్యోగులు ఆయా రంగాలలో ఉద్యోగం పొంది ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ మంచి అవకాశాన్ని తాండూర్ నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో యువత ముందుకు వచ్చి వారికి వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు. ఇట్టి జాబ్ మేళా నిర్వహించిన తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డికి మాణిక్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# గుడ్డెందుకు తినాలి?

**గుడ్డు పోషకాల నిలయం. ఇందులో మాంసకృత్తులు (ప్రోటీన్), అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, ఖనిజాలు దండిగా ఉంటాయి. గుడ్డు తింటే బరువు పెరుగుతుందని చాలామంది భావిస్తుంటారు. దీనికి కారణం పచ్చసొనలోని కొలెస్ట్రాలే.**

అయితే గుడ్డులో కొలెస్ట్రాల్ స్థాయులు ఎక్కువగా ఉన్నప్పటికీ.. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు అంత ఎక్కువగా ఏమీ పెరగటం లేదని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో కేలరీలు తక్కువ. పైగా చాలాసేపటి వరకు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఫలితంగా త్వరగా ఆకలి వేయదు. ఇలా ఇది పరోక్షంగా బరువు తగ్గటానికీ తోడ్పడుతుందన్నమాట. కణాల పనితీరు, వాటి ఎదుగుదల, శక్తిని అందించటంతో పాటు శరీరంలో జరిగే పలు జీవక్రియలకు అవసరమైన పోషకాలు గుడ్డుతో లభిస్తాయి. దీని పచ్చసొనలోని ఐరన్ మన శరీరం తేలికగా గ్రహించటానికి అనువుగానూ ఉంటుంది. గుడ్డులోని ల్యూటీన్ అనే యాంటీ ఆక్సిడెంటు కంటి జబ్బుల ముప్పు తగ్గటానికి తోడ్పడుతుంది. వృద్ధాప్యంలో మెదడు ఆరోగ్యంగా ఉండటానికీ ఇది దోహదం చేస్తుంది. రోజుకు ఒక గుడ్డు తినేవారిలో పక్షవాతం ముప్పు 12 శాతం వరకు తగ్గుతున్నట్టు ఒక పరిశోధనలో వెల్లడైంది.

# బీపీ ఉన్నట్టు ఎలా తెలుస్తుంది..?


**సైలెంట్ కిల్లర్. రక్తపోటు (బ్లడ్ ప్రెజర్/బీపీ)కి మరోపేరు. బీపీని నియంత్రణలో ఉంచుకోకపోతే అది ఎన్నో సమస్యలకు కారణమవుతుంది. హార్ట్ ఎటాక్, పక్షవాతం, కిడ్నీ ఫెయిల్యూర్ బారిన పడే ప్రమాదం ఉంటుంది. మరి బీపీ నియంత్రణలో ఉందా? లేదా? అన్నది ఎలా తెలుస్తుంది...? బీపీ మానిటర్ ద్వారా క్రమం తప్పకుండా పరీక్షించుకుంటే సరి. అందుకోసం ఆస్పత్రి చుట్టూ తిరగడం కంటే ఓ మంచి బీపీ మానిటర్ ను ఇంట్లో ఉంచుకోవడం ఉపయోగకరం. మరి కొనే ముందు పరిశీలించాల్సిన విషయాలు ఉన్నాయి. అలాగే, బీపీ గురించి చాలా విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.**

ఆరోగ్యవంతులకు రక్తపోటు 120/80కి మించి ఉండరాదు. కానీ, నేడు మధ్య వయసు దాటిన చాలా మందిలో బీపీ ఈ లెవల్స్ కు పైనే ఉంటోంది. అది కొంత కాలానికి హైపర్ టెన్షన్ గా మారుతోంది. జీవన విధానం మారిపోయింది. ఉద్యోగం, ఇంట్లోనూ రకరకాల ఒత్తిళ్ల కారణంగా బీపీ నియంత్రణ దాటుతోంది. రక్తపోటు నియంత్రణలో ఉంచుకోకపోతే ధమనులను దెబ్బతీస్తుంది. శరీరంలోని కీలక అవయవాలపై ప్రభావం చూపెడుతుంది. అందుకే వైద్యుడి సూచనల మేరకు బీపీ నియంత్రణలో ఉంచుకోవడానికి మందులు వాడాల్సి ఉంటుంది. బీపీ ఎంతుంటుందో క్రమం తప్పకుండా పరీక్షించుకోవాల్సి ఉంటుంది. గుండె నుంచి రక్తాన్ని ధమనులు శరీరంలోని అన్ని భాగాలకు తీసుకెళతాయి. గుండె రక్తాన్ని చాలా ఒత్తిడితో పంప్ చేస్తుంది. దాంతో అది వేగంగా ధమనుల ద్వారా ప్రయాణం చేస్తుంది. ఈ ఒత్తిడినే రక్తపోటు అంటారు. బ్లడ్ ప్రెజర్ అందరిలోనూ ఉంటుంది. 120/80కు తక్కువగా ఉన్నంత వరకూ ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు రావు. కానీ ఈ ఒత్తిడి పెరిగిపోతేనే ఎన్నో రకాల సమస్యలు మొదలవుతాయి. 120/80కు మించి 140/90 లోపు ఉంటే దాన్ని ప్రీ హైపర్ టెన్షన్ గా చెబుతారు. అదే 140/90 అంతకంటే ఎక్కువ ఉంటే స్టేజ్ 1 హైపర్ టెన్షన్ (అధిక రక్తపోటు) గా చెబుతారు. 160/100 కంటే ఎక్కువ ఉంటే స్టేజ్ 2 హైపర్ టెన్షన్ గా, అంతకంటే అధికంగా ఉంటే తీవ్ర సమస్యగా పరిగణించాలి. 60 ఏళ్లు దాటిన వారికి 150/90 ఉంటేనే హైపర్ టెన్షన్ ఉన్నట్టు అర్థం చేసుకోవాలి. అదే విధంగా ఈ రక్తపోటు 85/55 వరకు తగ్గినా ఇతరత్రా ఎలాంటి లక్షణాలు లేకుంటే కంగారు పడక్కర్లేదు. తక్కువగా ఉండి కళ్లు తిరుగుతున్నా, తల తిరుగుతున్నా, మూర్ఛిల్లుతున్నా, ఏకాగ్రత లేకపోయినా, కళ్లు బైర్లు కమ్ముతున్నా, వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లాలి. హైపర్ టెన్షన్ ఉన్న సమయంలో తలపోటు, తల వెనుక మెడపై భాగంలో బాగా లాగినట్టు ఉండడం, చిరాకు, కోపం తదితర లక్షణాలు కొందరిలో కనిపించవచ్చు. కొంత మందిలో పైకి ఎలాంటి లక్షణాలు కనిపించవు.

**హైపర్ టెన్షన్ ఉంటే వైద్యుడి చెకప్ అవసరం**

హైపర్ టెన్షన్ ఉన్నవారు ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి. అప్పుడు మీ వైద్య చరిత్ర, ఏవైనా గుండె జబ్బులు ఉన్నాయా, పొగ తాగే అలవాటు ఉందా తదితర సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. కొలెస్టరాల్, డయాబెటిస్ ఉందేమోనన్న అనుమానంతో రక్త పరీక్షలకు సిఫారసు చేస్తారు. దీనికితోడు వైద్యులు స్టెతస్కోప్ తో హృదయ స్పందనలను పరిశీలిస్తారు. వేగంగా కొట్టుకుంటుంటే ధమనుల పరిస్థితిని తెలుసుకునేందుకు ఈసీజీ, ఎకో, అల్ట్రాసౌండ్ పరీక్షలను సూచించవచ్చు. దీంతో ముందస్తుగా గుండె సంబంధిత సమస్యల బారిన పడకుండా జాగ్రత్తపడవచ్చు.

**ఇంట్లో బీపీ మానిటర్ ఉంటే సేఫ్...** ప్రీ హైపర్ టెన్షన్ లేదా హైపర్ టెన్షన్ సమస్య ఉంటేనే బీపీ మానిటర్ అవసరం అన్న భావన ఉంటే దాన్ని చెరిపేయండి. ఇంట్లో బీపీ మానిటర్ ఉంటే రక్తపోటు నియంత్రణ తప్పకుండా ముందుగానే కట్టడి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. 25 ఏళ్ల వయసు దాటిన వారందరూ నెలకోసారి అయినా బీపీ చూసుకోవడం ద్వారా అది నియంత్రణలో ఉన్నదీ, లేనిదీ తెలుస్తుంది. ప్రారంభంలోనే డాక్టర్ ను సంప్రదించి సూచనల మేరకు జీవన విధానాన్ని మార్చుకోవడం ద్వారా హైపర్ టెన్షన్ గా మారకుండా జాగ్రత్త పడవచ్చు. సిస్టోలిక్ ప్రెజర్ 180 నుంచి 200 పాయింట్లు దాటితే వారి శరీర ధర్మాన్ని బట్టి పక్షవాతం బారిన పడే ప్రమాదానికి చేరువ అవుతున్నట్టు గుర్తించాలి. శరీరంలో తీవ్ర సమస్య ఉందని తెలుసుకోవాలి. హైపర్ టెన్షన్ ఉన్నవారు ఉదయం వేళ బీపీ మానిటర్ తో రోజుకు ఒక్కసారి అయినా చెక్ చేసుకోవడం ద్వారా ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. స్ట్రోక్ కు గురయ్యే ప్రమాదం ఉన్నవారికి ఉదయం బీపీ ఎక్కువగా ఉంటుందట. వీలుంటే హైపర్ టెన్షన్ బాధితులు ఉదయం, సాయంత్రం కూడా పరీక్షించుకోవడం క్షేమదాయకం.



**బీపీ మానిటర్లలో రకాలు...** డిజిటల్, మాన్యువల్ అని రెండు రకాల బీపీ పరీక్షా యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. మాన్యువల్ అయితే అందులో పాదరసంతో కూడిన స్కేల్ కు ఓ ఎయిర్ బ్యాగ్ (కఫ్) ను పైపు ద్వారా అనుసంధానించి దాన్ని చేతి భుజం కింద కట్టుకోవాలి. 180 పాయింట్ల వరకు గాలి పంప్ చేసి నిదానంగా విడిచిపెట్టాలి. ఆ తర్వాత చేయి మడత భాగంలో కఫ్ కింద స్టేతస్కోప్ ను ఉంచడం ద్వారా బీపీ ఎంతుందో తెలుసుకోవచ్చు. అదే డిజిటల్ అయితే, ఇంత శ్రమ ఉండదు. చేతి పై భాగంలో కఫ్ కట్టేసి బటన్ నొక్కేస్తే చాలు. దానంతట అదే పౌచ్ లోకి గాలిని పంపిస్తుంది. వెంటనే బీపీ ఎంతుందో మానిటర్ లో అంకెల రూపంలో కనిపిస్తుంది. డిజిటల్ లో కూడా మూడు రకాలు ఉన్నాయి. అప్పర్ ఆర్మ్, రిస్ట్, ఫింగర్ బీపీ మానిటర్లు. అప్పర్ ఆర్మ్ అంటే భుజం కింద చేతికి పై భాగంలో కట్టుకునేది. రిస్ట్ కు కట్టుకుని పరీక్షించుకునే దానిని రిస్ట్ మానిటర్ గా పేర్కొంటారు. వేలుకి కట్టుకునే మానిటర్ ఫింగర్ మానిటర్.

**వైర్ లెస్...** వైర్ లెస్ గా పనిచేసేవి కూడా ఉన్నాయి. కఫ్ ను చేతికి కట్టుకోవాలి. బ్లూటూత్ ద్వారా యాండ్రాయిడ్ లేదా ఐఫోన్ లో బీపీ ఎంతుందో చూసుకోవచ్చు. క్వార్డియో, ఐ హెల్త్ తదితర బ్రాండ్లు ఈ రకం మానిటర్లను విక్రయిస్తున్నాయి. ఇందులో ఐ హెల్త్ మానిటర్ ధర ఫ్లిప్ కార్ట్ లో రూ. 5వేలు.

**ఫలితాల్లో కచ్చితత్వం...** వైద్యులు నాణ్యమైన, ప్రమాణాలతో కూడిన బీపీ మానిటర్లను ఉపయోగిస్తుంటారు. మరి ఇంట్లో పరీక్షించుకోవడానికి సౌకర్యంతో పాటు ఫలితాల కచ్చితత్వం కూడా అవసరం. డిజిటల్ లో రిస్ట్ మానిటర్లు కంటే హృదయానికి దగ్గరగా చేతికి కట్టే అప్పర్ ఆర్మ్ మానిటర్లలో ఫలితాల కచ్చితత్వం ఎక్కువ. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా అప్పర్ ఆర్మ్ డిజిటల్ మానిటర్లను మాత్రమే సిఫారసు చేస్తోంది. రిస్ట్, వేలికి ధరించే బీపీ మానిటర్లలో ఫలితాల కచ్చితత్వం తక్కువ కనుక వాటిని సూచించలేదు. ఇక సంప్రదాయ బీపీ మానిటర్ లోనూ ఫలితాలు కచ్చితంగానే ఉంటాయి. డిజిటల్ బీపీ మానిటర్లలో బీపీ ఎక్కువగా ఉంటే రెడ్ కలర్, సాధారణంగా ఉంటే గ్రీన్ కలర్ లో ఫలితాలు కనిపించే సౌకర్యం ఉంది. హైపర్ టెన్షన్ రేంజ్ లో ఉంటే హెచ్చరించే మెషిన్లు కూడా ఉన్నాయి. గతంలో చూసుకున్న రీడింగ్స్ ను భద్రపరిచే సౌలభ్యం కూడా అన్నింటిలో ఉంటోంది. సుమారు 100 నుంచి 200 వరకు రీడింగ్స్ స్టోర్ అయి ఉంటాయి. వైద్యుడు దగ్గరకు వెళ్లినప్పుడు చూపించేందుకు ఈ డేటా ఉపయోగకరంగా ఉంటుంది.

**కఫ్ సైజు..** కఫ్ సైజు చేతికి సరిపోయే విధంగా ఉండాలి. అలాగే సరిగా ధరించాలి. అప్పుడే కచ్చితమైన రీడింగ్ వస్తుంది. పిల్లలకు, పెద్దలకు ఒకే సైజు కఫ్ సరిపోదు. అందుకే వాడే కఫ్ సరిపోకపోతే పెద్దల కోసం మరొకటి కొనుగోలు చేసుకుంటే సరి. కఫ్ లలో స్మాల్, మీడియం, లార్జ్ సైజులు ఉంటాయి. స్మాల్ అంటే 7.1నుంచి 8.7 అంగుళాల మేర కఫ్ పొడవు ఉంటుంది. మీడియంలో 8.8 నుంచి 12,8 అంగుళాలు, లార్జ్ లో 12.8 నుంచి 18 అంగుళాల మేర ఉంటుంది. ఎక్కువ శాతం బీపీ మానిటర్లు మీడియం సైజు కఫ్ తో విక్రయానికి వస్తుంటాయి.

**అడాప్టర్లు ఉన్నవి అయితే బెటర్..** డిజిటల్ మానిటర్లు బ్యాటరీల సాయంతో పనిచేస్తాయి. బ్యాటరీలతోపాటు అడాప్టర్లతో పనిచేసేవి కూడా ఉన్నాయి. అడాప్టర్ అయితే నేరుగా కరెంట్ ప్లగ్ పిన్ కు అనుసంధానించుకుని పరీక్షించుకోవచ్చు.

# సరైన జాగ్రత్తలతో..

**స్త్రీలలో ప్రతి 28 రోజులకు ప్రకృతి సహజంగా జరిగే జీవక్రియ మెన్‌స్ట్రువేషన్ లేదా నెలసరి. దీనినే రుతుక్రమం అంటారు. ఈ ప్రభావం 5 రోజులు ఉంటుంది. కాబట్టి, నెలసరి సమస్యల పట్ల అవగాహన కోసం ఐదో మాసం అయిన మే నెలను, ఆ నెలలో 28వ తేదీని ఎంచుకున్నారు. 2014 నుంచి ప్రతి ఏడాది మే 28వ తేదీని 'రుతుక్రమ ఆరోగ్య దినోత్సవం'గా జరుపుకొంటున్నారు.**

గర్భాశయం గోడల నుంచి రక్తం, కణజాలాన్ని బయటికి విసర్జించే ప్రక్రియే నెలసరి అంటే. ఆరోగ్యకరమైన నెలసరి స్త్రీలను ఇన్‌ఫెక్షన్ల బారినుంచి కాపాడుతుంది. దుర్వాసనలు రాకుండా ఉంచుతుంది. నెలసరి సమయంలో సౌకర్యవంతంగా ఉండటానికి దోహదపడుతుంది. ఈ సమయంలో విడుదలయ్యే రక్తాన్ని పీల్చుకునేందుకు శానిటరీ ప్యాడ్స్, ట్యాంపన్స్, మెన్‌స్ట్రువల్ కప్స్, మెన్‌స్ట్రువల్ డిస్కులు, పీరియడ్ అండర్‌వేర్ లాంటి రకరకాల మెన్‌స్ట్రువల్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఉపయోగించినా కొన్ని చిట్కాలను కూడా పాటించాలి.

వెజీనాను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. టాయిలెట్‌కు వెళ్లిన ప్రతీసారి, మెన్‌స్ట్రువల్ ఉత్పత్తి వాడటానికి ముందు, ఆ తర్వాత.. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. వాడిన మెన్‌స్ట్రువల్ వస్తువులను సురక్షితంగా పారవేయాలి. శానిటరీ ప్యాడ్లను తరచూ మారుస్తూ ఉండాలి. ట్యాంపన్లను 4 నుంచి 8 గంటలకోసారి మార్చాల్సిందే. అదే మెన్‌స్ట్రువల్ కప్స్ అయితే వాడిన తర్వాత తప్పకుండా శుభ్రం చేయాలి. తేలికగా, గాలి ఆడేలా ఉండే కాటన్ లోదుస్తులు ధరించాలి. మెన్‌స్ట్రువల్ ఉత్పత్తులను రెగ్యులర్‌గా మారుస్తూ ఉండాలి. ఒకే ప్రొడక్ట్‌ను ఎక్కువకాలం వాడితే దద్దుర్లు వచ్చే అవకాశం ఉంటుంది. సరిపోయినన్ని నీళ్లు తాగాలి. దీనివల్ల మూత్రనాళం ఎప్పటికప్పుడు శుభ్రపడుతూ ఉంటుంది. ఇన్‌ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. ఇక మహిళల ఆరోగ్యానికి నెలసరి కూడా ఒక సూచిక. నెలసరి క్రమం తప్పిందంటే.. డయాబెటిస్, థైరాయిడ్ లాంటి వ్యాధులకు సంకేతంగా భావించాలి. దీనికోసం క్యాలెండర్‌ను గానీ, లేదంటే స్మార్ట్‌ఫోన్‌లో యాప్ ద్వారా గానీ నెలసరి క్రమాన్ని గమనించుకుంటూ ఉండాలి. నెలసరి సమయంలో దుర్వాసన వస్తున్నా, తీవ్రంగా, అసాధారణంగా నొప్పి ఉన్నా, రక్తం ఎక్కువగా, ఎక్కువ కాలంపాటు బయటికి వెళ్తున్నా డాక్టర్‌తో మాట్లాడాలి.




# పండంటి.. బిడ్డ కోసం

**కడుపులో పిండం పెరుగుతున్న దశలో ఇద్దరికీ సరిపోయేలా తినమని పెద్దలు చెప్పే మాట ఆశ్చర్యం కలిగిస్తుంది. కానీ అది నిజమే. గర్భిణిగా ఉన్నప్పుడు చేసుకునే ఆహార ఎంపికలు కడుపులో బిడ్డమీద కూడా ప్రభావం చూపుతాయి. పిండం అభివృద్ధి కోసం తల్లి నాణ్యమైన పోషకాహారం తీసుకోవాల్సి ఉంటుంది. ఇందులో పండ్లు కూడా ముఖ్యపాత్ర పోషిస్తాయి. అన్ని పండ్లు మంచివే అయినా, గర్భిణులకు కొన్నిటిని మాత్రం తప్పకుండా తినాలని పెద్దలు సలహా ఇస్తారు. ఆ ఐదు ఉత్తమ ఫలాలు...**

**ఆపిల్:** పోషకాలతో నిండిన ఆపిల్ పండ్లు కడుపుతో ఉన్నవారికి ఎంతో మేలుచేస్తాయి. విటమిన్ -ఎ, సితోపాటు ఆపిల్ పండ్లు పొటాషియం, ఫైబర్‌కు మంచి వనరులు. గర్భిణిగా ఉన్నప్పుడు ఆపిల్ పండ్లు తినని మహిళలకు జన్మించిన పిల్లల్లో 5 సంవత్సరాల వయసులో ఆస్తమా లాంటి శ్వాస సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నట్టు తేలింది. ఆపిల్ పోషకాలలోని ఫ్లేవనాయిడ్లలో ఉండే పాలిఫినాలిక్ మిశ్రమాలు యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవే ఆస్తమా ముప్పును తగ్గించడంలో సహాయకారిగా ఉంటాయి.

**అరటి:** విటమిన్లు, మినరల్స్‌తో సమృద్ధమైన అరటిపండ్లు గర్భిణులు తప్పకుండా తినాల్సిన పండ్లు. గర్భిణులను వేధించే సమస్యల్లో సాధారణమైంది ఐరన్ లోపం. దీంతో రక్తహీనత తలెత్తకుండా శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయులు పెరగడానికి అరటిపండు దోహదపడుతుంది. గర్భధారణ సమయంలో తలెత్తే వాంతులు, వికారం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అరటిపండ్లలో ఉండే ఫోలిక్ ఆమ్లం కడుపులో ఉన్న బిడ్డకు కూడా మంచిది. ఇది శిశువు ముందస్తు ప్రసవానికి గల అవకాశాలను తగ్గిస్తుంది. అంతేకాకుండా గర్భిణిగా ఉన్నప్పుడు తిండి అంటే మొహం మొత్తుతుంది. అరటిపండు తినడం వల్ల ఆకలి పెరుగుతుంది.



**దానిమ్మ:** దానిమ్మ పండ్లలో పాలిఫినాల్ స్థాయులు అత్యధికంగా ఉంటాయి. గర్భిణిగా ఉన్నప్పుడు దానిమ్మ పండ్లు తినడం వల్ల శిశువుల నాడుల సంరక్షణలో ఆ పాలిఫినాల్స్ సహాయకారిగా ఉంటాయి. అంతేకాకుండా దానిమ్మపండ్లు విటమిన్ కె, ఐరన్, ఫైబర్, ప్రొటీన్, క్యాల్షియం లాంటివాటికి పెద్ద నిధులు కూడా.

**నారింజ:** గర్భిణులు తీసుకునే పండ్లలో ముందువరసలో ఉండేవి నారింజ. వీటిని పండుగాను, లేదంటే రసం రూపంలోనూ తీసుకుంటారు. అయితే ప్రిజర్వేటివ్‌లు ఉండే టెట్రా ప్యాక్ జ్యూస్‌లను మాత్రం తీసుకోకపోవడమే మంచిది. నారింజను పండు రూపంలో తింటే దాని ప్రయోజనాలు పూర్తిగా చేకూరుతాయి. ఒకవేళ పండు ఇష్టం లేకపోతే, ఇంటి దగ్గరే తాజా పండ్ల రసం తాగాలి. నారింజ రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. పైగా కడుపులో ఉన్న పిండం మెదడు అభివృద్ధిలో నారింజ దోహదపడుతుంది. రక్తపోటును కూడా అదుపులో ఉంచుతుంది.

**మామిడిపండ్లు:** చాలామంది గర్భిణులు మామిడికాయ, చింతకాయ అంటే ఉవ్విళ్లూరుతుంటారు. ఎ, సి విటమిన్లతో సమృద్ధమైన మామిడి పండ్లు కూడా కడుపుతో ఉన్నప్పుడు ఇష్టంగా తింటారు. సహజంగా మగ్గిన పండ్లయితే ఫర్వాలేదు, కానీ క్యాల్షియం కార్బయిడ్ వాడిన పండ్లతోనే సమస్య అంతా. కాబట్టి, గర్భిణులు మామిడి పండ్ల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిందే.

# తాజా ఫ్రూట్స్‌తోనే ఆరోగ్యం..

## - పండ్లు,పండ్ల రసాలతో శరీరానికి పోషకాలు



మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు. మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?

ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.. ఆయా కాలాల్లో విరివిగా లభించే పండ్లను, పండ్ల రసాలనూ తీసుకోవడంతో ఆరోగ్యాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. అంతేకాదు ఈ ఎండాకాలంలో 'పండంటి' ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోవాలంటే 'మండే ఎండకు పండే రక్ష' అని మీరు తెలుసుకోక తప్పదు. అందుకే ఈ వేసవిలో లభించే పండ్లను, వాటిలో ఉండే పోషకాలను మీ కోసం అందిస్తున్నాం..

**పుచ్చకాయతో ఎంతో చలువ..**

వేసవిలో లభ్యమయ్యే పుచ్చకాయ శరీరాన్ని చల్లబరచడంలో బాగా ఉపకరిస్తుంది. అత్యధిక శాతం నీరు కలిగి ఉండే పుచ్చ ప్రధానంగా వేసవిలో ఎంతో మేలు చేస్తుంది. ముదురు ఎరుపు లేక గులాబీ రంగు పుచ్చకాయ గుజ్జులో కెరోటినాయిడ్స్, బీటా కెరోటిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని శరీరం 'ఏ' విటమిన్‌గా మార్చుకుంటుంది. ఇంకా పుచ్చకాయలో బీ6, 'సీ', పీచు పదార్థాలు బాగా లభిస్తాయి. నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీర ఉష్ణోగ్రతను తొందరగా తగ్గించి చల్లబరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సుక్రోజ్, గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లు పుచ్చకాయలో ఎక్కువగా లభిస్తాయి.

**పోషకాల సపోట..**

సపోట మంచి పౌష్టికరమైనదని వైద్యులు చెబుతారు. కాల్షియం, ఐరన్‌లు ఈ పండు లో సమృద్ధిగా లభిస్తాయి. బీ1, బీ6, బీ12తో పాటు విటమిన్ ఈ విటమిన్ కూడా సపోటలో లభిస్తుంది. ఈ పండులో నీటి నిల్వ ఎక్కువగా ఉండటంతో వేసవి తాపం తీర్చడంలో బాగా ఉపకరిస్తుంది. జీర్ణం అయ్యేందుకు కాస్త ఎక్కువ సమయం తీసుకున్నా శరీరానికి ఎంతో మేలు చేసే పండుగా సపోటకు పేరుంది.

**దానిమ్మతో రక్తహీనత దూరం..**

దానిమ్మ పండు రక్తహీనతను దూరం చేస్తుంది. రక్తం సరిపడ లేక ఇబ్బంది పడుతున్న వారు దానిమ్మ రసాన్ని ప్రతి రోజూ ఓగ్లాసు తాగితే రక్త హీనత నుంచి బయటపడొచ్చు. అలాగే ఈ పండు వేసవిలో వడ దెబ్బ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ పండులో పొటాషియం 666 మిల్లీ గ్రాములు, పాస్ఫరస్ 102 మిల్లీగ్రా, మెగ్నీషియం 34 మిల్లీ గ్రా, కాల్షియం 28 మిల్లీ గ్రా ఉంటాయి.

**అరటితో జీర్ణం..**

అరటి పండు సులభంగా జీర్ణమై రక్తంలో కలుస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంలో బాగా పని చేస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గించి అధిక రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. మినరల్స్, పొటాషియం అరటిలో ఎక్కువగా లభిస్తాయి. ఈ పండులో 70.1 గ్రాముల నీరు ఉంటుంది. ప్రోటీన్లు 1.2 గ్రాములు, కొవ్వు 0.3 గ్రాములు, పిండిపదార్థాలు 27.2 గ్రాములు, కాల్షియం 17 మిల్లీ గ్రాములు, ఇనుము 0.4 మిల్లీ గ్రాములు, సోడియం 37 మిల్లీ గ్రాములు, పొటాషియం 88మిల్లీ గ్రాములు, జింక్ 0.15 మి.గ్రాలు, క్రోమియం 0.004 మి.గ్రాలు, కెరోటిన్ 78 మైక్రోగ్రాములు, థయామిన్ 0.0.5 మిల్లీ గ్రాములు, శక్తి 116 కిలో కాలరీలు ఉంటాయి.

**పైనాపిల్‌లో ఎన్నో విలువలు..**

పైనాపిల్‌లో బోలెడన్ని విలువలున్నాయి. 100 గ్రాముల పైనాపిల్(అనాస) పండులో 87.8 శాతం నీరు ఉంటుంది. 0.4 గ్రాముల ప్రోటీన్లుంటాయి. కొవ్వు 0.1 గ్రాము మాత్రమే ఉంటుంది. పిండి పదార్థాలు 10.8 గ్రాములు, కాల్షియం 20 మిల్లీ గ్రాములు వంద గ్రాముల పైనాపిల్‌లో లభిస్తాయి. అలాగే పాస్ఫరస్ 9 మిల్లీ గ్రాములు, ఇనుము 2.4 మిల్లీగ్రాములు, సోడియం 34.7 మిల్లీ గ్రాములు, పొటాషియం 37 మిల్లీ గ్రాములు, మాంగనీస్ 0.56 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 18 మైక్రో గ్రాములు, శక్తి 46 కిలో కాలరీలు ఉంటాయి. వేసవి కాలంలో చల్లదనాన్ని చేకూర్చే ఈ పండును ఎక్కువగా జ్యూస్ రూపంలోనే సేవిస్తారు.

**జామతో జీవకణాల వృద్ధి..**

జామ పండులో యాంటీ యాక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. జామ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇవి ఎంత ఎక్కువగా తింటే అంతమంచిదని వైద్యులు చెబుతున్నారు. మనిషి వయసుతోపాటే శరీరంలో ఉండే కొన్నిరకాల జీవ కణాలు పొడిబారిపోతాయి. జామలో ఉండే యాంటీ యాక్సిడెంట్లు ఈ ప్రత్యేకమైన కణాలను పాడవకుండా కాపాడుతాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఏర్పడే డీ-జనరేటివ్ వ్యాధులను, క్యాన్సర్ వ్యాధిని, ముసలితనాన్ని దరిచేరకుండా చేస్తుంది. బాగా ఎక్కువగా యాంటీ యాక్సిడెంట్లు లభించే 100 గ్రాముల పండులో 496 మిల్లీ గ్రాముల యాంటీయాంటీ యాక్సిడెంట్లు లభిస్తాయి.

**శరీర వేడి తగ్గించే కర్బూజ..**

దోస జాతికి చెందిన ఈ పండు తినడం వల్ల వేసవిలో ఎంతో చలువ చేస్తుంది. శరీరంలో వేడిని గణనీయంగా తగ్గించడంలో కర్బూజ దిట్ట. కేలరీలు లేని తీపిదనం కర్బూజలో లభిస్తుంది.

ఆకలి మందగించడం, బరువు తగ్గడం, మలబద్ధకం, మూత్రనాళ సమస్యలు, ఎసిడిటీ, అల్సర్‌లాంటి సమస్యలున్నవారు ఈ పండు గుజ్జును తగిన నీళ్లలో కలుపుకుని తాగితే ఎంతో మేలు చేస్తుంది.

ఆకలి పెంచడంతో పాటు అలసటా తీరుస్తుంది. రక్తపోటు, గుండె పనితనం పెంచడంలో బాగా సహకరిస్తుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా నివారిస్తుంది. ఎముకలకు బలం చేకూర్చడంతో పాటు శరీరానికి విటమిన్ 'సీ', ఫోలిక్ ఆమ్లం ఎక్కువగా అందుతాయి.

**యాపిల్‌కు సాటిలేదు..**

రోజుకో యాపిల్ తింటే అసలు డాక్టర్‌తో పనే ఉండదు. పెక్టిన్ అనే రసాయనం దండిగా లభించే ఈ పండు పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్రమం తప్పకుండా ఎక్కువ కాలం తింటే బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెంది కొన్ని రకాల కొవ్వు ఆమ్లాల ఉత్పత్తిలో సాయం చేస్తుంది. యాపిల్ తినడం ద్వారా పేగులకు హాని చేసే సూక్ష్మక్రిముల నియంత్రణ జరుగుతుంది. అంతేకాదు దేహాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అవసరమైన బ్యూటీరేట్ రసాయనాన్ని యాపిల్ పండు ఉత్పత్తి చేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రక్తాన్ని వృద్ధి చేయడంలో ఈ పండుకు మరేదీ సాటిరాదని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలోనూ చాలా ఉపయోగకరం.

**నిమ్మకు తిరుగులేదు..**

రోగ నిరోధక శక్తిని ఇనుమడింపజేయడంలో నిమ్మకు మరే పండూ సాటిరాదని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఉండే యాంటీ యాక్సిడెంట్ గుణాలు వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని పెంచుతాయి. జీర్ణక్రియను వృద్ధి చేయడంతో పాటు చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది.

ఇందులో పిండి పదార్థాలు 9 గ్రా, చక్కెర 2.5 గ్రా, పీచు పదార్థాలు 2.8 గ్రా, కొవ్వు పదార్థాలు 0.3 గ్రా, మాంసకృత్తులు 1.1 గ్రా, నీరు 89 గ్రా, విటమిన్ సి 53 మిల్లీ గ్రాములు, సిట్రస్ యాసిడ్ 5 గ్రాములు ఉంటాయి.

ఎండా కాలంలో ప్రతీవ్యక్తికి నిమ్మ రసం ఎంతో ఉపశమనం ఇస్తుంది. శరీర ఉత్తేజానికి సహకరిస్తుంది.

**రక్త ప్రసరణ పెంచే ద్రాక్ష..**

ద్రాక్ష పండ్లలో రక్త ప్రసరణను పెంచే గుణముంది. శరీర వ్యవస్థల్లో కీలకమైన పాత్ర పోషించే మూత్ర పిండాల పనితనాన్ని పెంచడంతో పాటు కిడ్నీల్లో రాళు రాకుండా ఈ పండ్లు కాపాడతాయి. అజీర్తి, మలబద్ధకం తగ్గించడంలో ద్రాక్ష పండ్లకు ఏవీ సాటిరావు. నోరు, గొంతు భాగాలకు ఈ పండ్లలో ఉండే అనేక విటమిన్లు, ఖనిజాలు రక్షణ కల్పిస్తాయి. వీటిలో ఉండే పాలిఫినాల్‌లు కొలెస్ట్రాల్‌ని అదుపు చేయడంలో, క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో సహకరిస్తాయి. సోడియం, ఉప్పు పదార్థాలు ద్రాక్షలో చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ద్రాక్ష పండ్ల ద్వారా శరీరానికి విటమిన్ 'సీ'తోపాటు విటమిన్ 'కే' కూడా అందుతుంది.

**బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలం..**


బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.

కెరోటిన్, ఏ, బీ, సీ, ఈ విటమిన్లు కూడా ఇందులో బాగానే లభిస్తాయి. ఇక ఖనిజాలు, ఫ్లేవోనాయిడ్లు, ఫొలేట్లు, పాంథోనిక్ ఆమ్లాలు, పీచు పదార్థాలు వంటి పోషకాలు బొప్పాయిలో దొరుకుతాయి. మామిడి తర్వాత అధికంగా 'ఏ' విటమిన్ బొప్పాయిలోనే లభిస్తుంది. బీ1, బీ2, బీ3, సీ విటమిన్, కాల్షియం, ఇనుము, భాస్వరంవంటి ఖనిజాలు బొప్పాయిలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే బిటాకెరోటిన్ కంటి సంబంధిత వ్యాధులు రాకుండా తోడ్పడుతుంది. అస్తమా, కీళ్ల వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

**మామిడితో మజా..**

మామిడిలో క్యాన్సర్ కణాలను అరికట్టే గుణం ఉంది. ఇందులో ఉండే పాలీఫినోల్ ఇందుకు ఉపకరిస్తుంది. తాజా మామిడిలో 15శాతం చక్కెర, ఒక శాతం మాంసకృత్తులు, ఏ,బీ,సీ విటమిన్లు ఉంటాయి. పిండి పదార్థాలు 17.00 గ్రాములు, చక్కెర 14.8 గ్రాములు, పీచు పదార్థాలు 1.8 గ్రాములు, కొవ్వు పదార్థాలు 0.27 గ్రా, మాంసకృత్తులు 51 గ్రా, థయామిన్ 0.058 గ్రా, సియాసిన్ 0.584 గ్రా, పాంటోథెనిక్ ఆమ్లం 0.160 మిల్లీ గ్రా, విటమిన్ బీ6 0.134 మిల్లీ గ్రా, సీ విటమిన్ 27.7 మిల్లీ గ్రా, కాల్షియం 10 మిల్లీ గ్రా, ఇనుము 0.13 గ్రా, మెగ్నీషియం 9 గ్రా, బాస్వరం 11 మిల్లీ గ్రా, పొటాషియం 156 మిల్లీ మామిడి పండులో ఉంటాయి.

# మీ పిల్లలకు టీకాలు వేయిస్తున్నారా? అయితే ఈ విషయాలు తప్పకుండా గుర్తుంచుకోండి



పుట్టినప్పటి నుంచి బిడ్డకు ఎప్పటికప్పుడు ఎన్ని టీకాలు వేయాలో తల్లిదండ్రులకు తప్పనిసరిగా తెలిసే ఉంటుంది. ప్రతి బిడ్డకు సకాలంలో టీకాలు వేయడం చాలా అవసరం. పిల్లవాడు ఆరోగ్యంగా ఉండాలంటే పీడియాట్రిక్ వైద్యుడు సూచించిన టీకాలు వేయాలి. పిల్లలకు టీకాలు వేయడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం. అయితే పిల్లలకు టీకాలు వేయించే ముందు తల్లిదండ్రులు తప్పకుండా ఈ విషయాలు గుర్తుపెట్టుకోవాలి. అవేంటో తెలుసుకుందాం.

**రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది:**

ప్రస్తుత కాలంలో టీకాలు కూడా ఖరీదైనవి. ముఖ్యంగా, నొప్పిలేని టీకాలు అందుబాటులో ఉన్నాయి. అంటు వ్యాధులతో పోరాడే ప్రయత్నంలో, మానవ రోగనిరోధక శక్తిని సున్నితం చేయడం ద్వారా టీకా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యాక్సినేషన్ అనేది వ్యాధికారక లేదా వ్యాధికారక ప్రేరిత ప్రోటీన్‌లలో కొంత భాగాన్ని బహిర్గతం చేసిన తర్వాత మానవ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక వ్యవస్థ వ్యాధికారక కారకాలకు వ్యతిరేకంగా ప్రతిరోధకాలను, జ్ఞాపకశక్తి కణాలను ఉత్పత్తి చేస్తుంది. వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులతో పోరాడటానికి సహాయపడుతుంది. పిల్లలు అనేక వ్యాధులకు గురవుతారు. బాల్యంలో రోగనిరోధకత బలమైన రక్షణ ప్రతిస్పందన, సమర్థత, రక్షణ వ్యవధిని అందిస్తుంది.

**టీకాల విషయంలో వీటిని గుర్తుంచుకోండి:**


- మీ శిశువైద్యునితో రోగనిరోధకత షెడ్యూల్ గురించి తెలుసుకోని వాటి గురించి చర్చించండి
- మునుపటి టీకాల రికార్డును డాక్టరుకు చూపించండి.
- మునుపటి టీకా దుష్ప్రభావాల గురించి చెప్పండి
- పిల్లల గురించి ముందుగా ఉన్న ఏవైనా వైద్య పరిస్థితులను తెలియజేయండి
- టీకాలు వేయడానికి ముందు పిల్లవాడు ఆరోగ్యంగా ఉన్నాడా లేదా పరీక్షించండి.
- నొప్పిని తగ్గించడానికి ఇంజెక్షన్ సైట్‌పై గట్టిగా నొక్కండి.
- టీకా నుండి ఏవైనా దుష్ప్రభావాల కోసం చెక్ చేయండి.

**టీకా విషయంలో ఇలా చేయకూడదు:**

- టీకాలు వేయించే విషయంలో తల్లిదండ్రులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అర్హత ఉన్న వైద్యుడి దగ్గర మాత్రమే టీకాలు వేయించాలి.
- టీకా షెడ్యూల్‌ను మిస్ చేయవద్దు
- ఇంజెక్షన్ సైట్‌ను తీవ్రంగా రుద్దవద్దు
- టీకాకు ముందు డాక్టర్ సూచించని మందులు, యాంటీబయాటిక్స్ ఇవ్వవద్దు.



# హార్ట్ అటాక్‌కి ప్రధాన కారణాలివే.. వీటికి దూరంగా ఉన్నారంటే మీ చిట్టి గుండె సురక్షితం..



ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు.. ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఇంకా గుండెపోటు ప్రాణాంతకమని అయితే దాని నుంచి తప్పించుకోవడం చాలా తేలిక అని వారు సూచిస్తున్నారు. అయితే అంతకంటే ముందు గుండెపోటుకు కారణాలేమిటో తెలుసుకుని, దానికి మూలమైన కారకాలకు దూరంగా ఉంటే చాలని చెబుతున్నారు. ఈ క్రమంలో గుండెపోటుకు కారణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందా..

**గుండెపోటుకు కారణాలు**

హైబీపీ: గుండెపోటు వంటి హృదయ సంబంధిత సమస్యలకు అధిక రక్తపోటు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రక్త నాళాల్లో ప్రవహించే రక్తం ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు గుండె పోటు వస్తుంది. అలాగే ఈ విధమైన రక్తపోటు గుండె ఆరోగ్యంతో పాటు కిడ్నీలు, బ్రెయిన్, కాలేయం వంటి ఇతర అవయవాల పనితీరు, ఆరోగ్యాన్నికూడా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో రక్తపోటుకు కారణమయ్యే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. జీవనశైలి: శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం వంటి జీవనశైలి అలవాట్ల కారణంగా కూడా గుండెపోటు సంభవించే ప్రమాదం ఉందని కార్డియాలజిస్ట్‌లు పేర్కొంటున్నారు. ఈ మేరకు ప్రతిరోజు భోజనం తర్వాత కనీసం 10 నిముషాలు లేదా 400 మీటర్లు అయినా నడవడం మంచిదని వారు సూచిస్తున్నారు.

**ప్రకృతి సంరక్షణ కోసం ప్రధాని మోదీ పిలుపు..**

ఆహారపు అలవాట్లు: తినే ఆహారమే ప్రధానంగా మన ఆరోగ్యంపై ప్రధానంగా ప్రభావం చూపుతుంది. ఎలా అంటే ఉప్పు, కొవ్వు, చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఫలితంగా అది గుండె పోటుకు దారితీస్తుంది. కాబట్టి ఆహారం విషయంలో కూడా జాగ్రత్త వహించాలని నిపుణులు చెబుతున్నారు.

**మద్యపానం:** పరిమితమైన మోతాదులో మద్యం తాగితే ఆరోగ్యానికే ప్రయోజనం, కానీ మితిమీరితే ప్రాణాలకే ప్రమాదమని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుకు కూడా అధిక మోతాదులో మద్యం తాగడమే కారణమని వారు అంటున్నారు.

**ధూమపానం:** పొగ తాగడం ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు.

ఎందుకంటే సిగరెట్లు, పొగాకు నుంచి వచ్చే పొగ రక్తనాళాల్లో ఫలకం ఏర్పడేలా చేసి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి పొగ తాగకపోవడమే మీ గుండెకు, ఆరోగ్యానికి శ్రేయస్కరం.

## ఎడిటోరియల్

# ముందే రగిలిన ఎన్నికల వేడి

బీహార్ 18వ శాసనసభకు వచ్చే అక్టోబర్ -నవంబర్‌లో జరిగే ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు సమాయత్తమై అప్పుడే రణభేరి మ్రోగించాయి. భారత్‌లో 13.1 కోట్ల జనాభాతో రెండో పెద్ద రాష్ట్రంగా ఉన్న బీహార్‌లో సామాజిక న్యాయం, కులాల ప్రభావం అధికం. ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాద స్థావరాల విధ్వంసానికి దాడులు జరిపిన తర్వాత నేరుగా బీహార్‌కు వచ్చి మధుబని బహిరంగసభలో ప్రసంగించారు. మళ్ళీ ఈ నెల 29-, 30వ తేదీలలో బీహార్‌లో పర్యటించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నారు. దీనిని శాసనసభ ఎన్నికలకు ప్రధాని మోడీ ఎంతో ప్రాధాన్యం ఇస్తున్న సంగతి స్పష్టమవుతోంది. ఆర్‌జెడి అధినేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ కూడా శాసనసభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సంప్రదాయంగా మద్దతు ఇచ్చే యాదవ, ముస్లిం వర్గాలనేగాక మహిళలు, వ్యాపారులు, అత్యంత వెనుకబడిన వర్గాలను మహా కూటమి వైపు ఆకట్టుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. పాట్నాలో ఆర్‌జెడి ఇబిసి విభాగం ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తూ నితీశ్ కుమార్ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ పాలనలో అత్యంత వెనుకబడిన కులాల వారెవరూ బాగుపడలేదని, బాగుపపడింది కుటుంబమేనని నిప్పులు చెరిగారు. ఇబిసిలు బాగుపడాలి అంటే మహాకూటమిని అధికారంలోకి తెచ్చి తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని వక్తలు పిలుపు ఇచ్చా రు. ఇబిసిలకు భద్రత, గౌరవం, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, నేరాల నుండి, నేరస్థుల నుండి రక్షణ కల్పిస్తామని, అవమా నించిన వారిని కఠినంగా శిక్షిస్తామని తేజస్వి హామీ ఇచ్చారు. తన తండ్రి లాలూప్రసాద్ యాదవ్ ఆటవిక పాలన సాగించారని, శాంతి భద్రతలు లేవనే విమర్శలను తిప్పికొడుతూ సామాజిక న్యాయం జరిగింది ఆర్‌జెడి పాలనలోనేనని తేజస్వి గుర్తుచేశారు. ఆర్‌జెడికి దూరంగా ఉన్న అగ్రవర్ణాలను కూడా ఆకట్టుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఏప్రిల్ నెలాఖరున పాట్నాలో వైశ్యుల భారీ ర్యాలీ నిర్వహించారు. 16వ శతాబ్దినాటి వైశ్య ప్రముఖనేత భామాషా జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించి తేజస్వి వైశ్యులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. వైశ్యులు ఎంతో పరిశ్రమించి ఎన్నో సంస్థలు స్థాపించి వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ బీహార్ పురోభివృద్ధికి తోడ్పడుతున్నారని తేజస్వి కొనియాడారు. 2022 ఆగస్టు నుండి 2024 ఆగస్టు వరకు తాను బీహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రూ. 50 వేల కోట్ల కొత్త పెట్టుబడులు తెచ్చి లక్షలాది ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని తేజస్వి గుర్తు చేశారు. 2020 శాసన సభ ఎన్నికల్లో హెూరాహెూరీగా తలపడినా బిసిలు అధికంగా ఉన్న 15 స్థానాలను ఆర్‌జెడి కోల్పోయింది. అందుకే సంప్రదాయ ఓటర్లు గాక ఇతర సామాజిక వర్గాల మద్దతును కూడగట్టుకుంటేనే విజయం సాధ్యమనే వాస్తవాన్ని గుర్తించి తేజస్వి ఇబిసిలు, అగ్రవర్ణాలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల ఆర్‌జెడికి ఓటు బ్యాంకుగా ఉన్న యాదవ ముస్లిం వర్గాల్లో అసంతృప్తి రేగుతుందేమో ననే ఆందోళన పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అదీగాక తేజస్వి మొదట మహాకూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్ తదితర పార్టీల మధ్య ఈ అంశాలపైనేగాక సీట్ల పంపిణీలో ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంది. బీహార్‌లో అంత బలం లేని కాంగ్రెస్ పార్టీ పట్టుపట్టి 70 స్థానాలు తీసుకుని వాటిలో కేవలం 19 స్థానాల్లో గెలుపొందిన ది. కాగా సిపిఎంఎల్ పార్టీ 19 స్థానాల్లో పోటీచేసి 12 స్థానాలు గెలిచి సత్తా చాటింది. ఒకప్పుడు బీహార్‌లో గణనీయంగా బలం కలిగిన సిపిఐ ప్రాభవం కోల్పోయినా 2 స్థానాలు, సిపిఎం 2 స్థానాలు, ఒక స్వతంత్రుడు గెలిచారు. గత ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమిలో ఉండి 13 స్థానాలకు పోటీ చేసిన వికాస్ శీలు ఇన్ సాన పార్టీ ఈసారి మహా కూటమిలో చేరినందున ఆ పార్టీకి నాలుగైదు స్థానాలు అయినా ఇవ్వక తప్పదు. కాంగ్రెస్ పోటీ చేసే స్థానాలను 50కి తగ్గించు కోవాలని ఒప్పించడం తేజస్వికి సవాలే. 2020 ఎన్నికలలో బిజెపి, జెడియు పార్టీలు ఎన్‌డిఎగా పోటీ చేసి 125 స్థానాలు గెలిచి మళ్ళీ నితీష్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మహా కూటమి 110 స్థానాలు గెలవగా అందులో 144 స్థానాలకు పోటీ చేసిన ఆర్‌జెడి 75 స్థానాలు గెలిచి తేజస్వి ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఎన్‌డిఎకు 37.26 శాతం ఓట్లు రాగా, మహా కూటమికి 37.23 శాతం ఓటు అంటే కేవలం 0.3 మాత్రమే తక్కువగా వచ్చాయి. బిజెపికి 19.46 శాతం, మజ్లిస్ పార్టీ ఉత్తర బీహార్ 'సీమాంచల్ ప్రాంతంలో పోటీ చేసి 5 స్థానాలు గెలిచి మహా కూటమిని దెబ్బతీసి ఎన్‌డిఎ గెలిచేలా చేసింది చిరాగ్ పా స్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ సొంతంగా 54 స్థానాల్లో బరిలోకి దిగి 25 స్థానాల్లో జెడియు గెలుపును దెబ్బ తీసింది. జెడియును తగ్గించడానికి ఇది కమలనాథులు పన్నిన కుతంత్రం అనే విమర్శలు గమనార్హం. అందుకే జెడియు స్థానాలు 43కు తగ్గాయి. ఇన్నాళ్లూ దూరంగా ఉన్న నితీశ్ కుమారుడు నిశాంత్ ఇప్పుడు తన తండ్రికి ముఖ్యమంత్రిగా మరో అవకాశం ఇవ్వాలని మోడీని కోరుతున్నారు. ఈసారి గెలిస్తే బిజెపికే ముఖ్యమంత్రి పదవి అని కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. నితీశ్ కుమార్‌కు కేంద్రంలో పదవి ఇచ్చి బిజెపి నేతకు సిఎం పదవి ఇస్తారని అంటున్నారు.

# యువతే టార్గెట్‌గా 'సైబర్' రాకెట్



%విదేశీ ఉద్యోగాల పేరున మోసాలు ఎన్నో సాగుతున్నాయి. ఈ ఉచ్చులోపడి వేలాది మంది విదేశాల్లో చిక్కుకుని నానాఅవస్థలు పడుతున్నారు. అక్కడ హింసలను భరించి వెట్టిచాకిరీ చేస్తున్నారు. ఇటువంటి సైబర్ బానిసత్వంలో బాధితులైన వారిని కేంద్ర ప్రభుత్వం రక్షించడానికి అనేక చర్యలు తీసుకుంటోంది. అయినాసరే చాపకింద నీరులా ఈ సైబర్ బానిసత్వ రాకెట్ అంతర్జాతీయ స్థాయిలో థాయిలాండ్, బ్యాంకాక్, మయన్మార్ వంటి దేశాల్లో సాగుతుండడం విశేషం. బ్యాంకాక్‌లో మంచి ఉద్యోగం వస్తుందని, ప్రతినెలా లక్ష రూపాయలు వస్తాయని ఏజెంట్లు ఆశ చూపించడంతో తెలంగాణకు చెందిన కొంతమంది యువకులు దగాపడ్డారు. మయన్మార్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో బందీలుగామారి బలవంతంగా సైబర్ వెట్టి చాకిరీకి గురవుతున్న 2000 మందికి ఇటీవల కేంద్రం చొరవతో విముక్తి లభించడం విశేషం.బాధితుల కథనం ప్రకారం ఏజెంట్లు ముంబై మీదుగా బ్యాంకాక్‌కు విమానంలో తరలించారు. అక్కడ నుంచి పొరుగుదేశాలకు అక్రమ రవాణా చేశారు. అమెరికా, బ్రిటన్ దేశాల్లోని ఎన్‌ఆర్‌ఐలను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్ మోసాలు సాగించేలా వీరికి శిక్షణ ఇచ్చారు. సైబర్ క్రైమ్ శిక్షణకోసం భారతీయులను లావోస్‌కు పంపిన దాఖలాలు కూడా బయటపడ్డాయి. అంతర్జాతీయ సైబర్ బానిసత్వ రాకెట్‌లో ఇద్దరు ప్రధాన నిందితులను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్టు చేయగలిగింది. ఈ ఇద్దరు నిందితుల్లో ఒకరు గుజరాత్‌కు చెందిన హితేష్ అర్జన సౌమ్య కాగా, మరొకరు హైదారాబాద్‌కు చెందిన కొలనాటి నాగశివ అలియాస్ జేమ్స్. కొలనాటి నాగశివ అలియాస్ జేమ్స్‌ను మే 19న కొల్‌కతాలోని నేతాజీ సుబాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. లుక్ అవుట్ నోటీస్ ప్రకారం లావోస్ నుండి వచ్చిన తరువాత అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. హితేష్ అర్జన సౌమ్యను ఢిల్లీలో అరెస్టు చేయగలిగారు.హెూం మంత్రిత్వశాఖ సమన్వయంతో సైబర్ బానిసత్వానికి గురైన అనేక మంది బాధితులతో అతను ఇటీవల మయన్మార్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు. కంబోడియా, మయన్మార్, లావోస్‌ల్లోని అక్రమ సైబర్ కాల్ సెంటర్ల నుంచి రక్షించబడిన బాధితుల ఫిర్యాదుల ఆధారంగా తెలంగాణ పోలీసులు అరెస్టు చేయడం గమనార్హం. బాధితుల్లో కొందరిని థాయ్‌లాండ్‌లో ఒక్కొక్కరని 5000 డాలర్లకు అమ్మేయడం కూడా జరిగింది. తెలంగాణకులోని కొహెడ్‌కు చెందిన బాధితుడు తన అనుభవం చెబుతూ బ్యాంకాక్‌కు 200 కి.మీ దూరంలో మంచి జాబ్ ఉందని ఏజెంట్ నమ్మించాడని, తీరా అక్కడకు వెళ్లాక రోజుకు 16 గంటల పని అప్పచెప్పారని, పని చేయడానికి మొండికేయగా, అక్కడున్న చైనీయులు తన పాస్‌పోర్టు గుంజుకున్నారని, చివరకు అక్కడున్న ఆర్మీ వాళ్లకు తాము దొంగతనంగా ఆ దేశానికి వచ్చామని చెప్పి ఆర్మీ వాళ్లకు పట్టించగా జైలు పాలయ్యానని వాపోయాడు. ఇదే విధమైన మోసంతో సుమారు ఐదు వేల మంది భారతీయులు కాంబోడియాకు వెళ్లి నానా అవస్థలు పడుతున్నారు. మోసగాళ్లు వీరిచే బలవంతంగా చట్టవ్యతిరేక సైబర్ నేరాలు చేయిస్తూ స్వదేశంలోని భారతీయుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారు.కాంబోడియా వేదికగా జరుగుతున్న ఈ స్కామ్‌లో బాధితులను బలవంతంగా దింపుతున్నారు. తాము కేంద్ర ప్రభుత్వ అధికారులుగా నటించి వారిచే సైబర్ నేరాలు చేయిస్తున్నారు. మహిళల పేర్లు, నకిలీ ఫోటోలతో తమతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతాలు ఓపెన్ చేయించి ఈ వ్యవహారాలు నడిపిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. రోజూ టార్గెట్లు విధించేవారని, అవి నెరవేర్చని వారికి భోజనం కూడా పెట్టేవారు కాదని చెప్పుకొచ్చారు. ఫేస్‌బుక్‌తోపాటు వివిధ డేటింగ్ యాప్‌ల్లో మహిళలవలే తమతో నటింపచేస్తూ భారతీయులను నమ్మిస్తున్నారని, వారి నుంచి క్రిప్టో పెట్టుబడుల పేరిట డబ్బులు దండుకుంటున్నారని తెలిపారు. కాంబోడియాలో ఈ విధంగా దాదాపు 5 వేల మంది భారతీయ నిరుద్యోగులు చిక్కుకున్నారని దర్యాప్తు సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇదే విధంగా మయన్మార్‌లో సైబర్ క్రైమ్ రాకెట్ సాగుతోంది. బాధితులను సోషల్ మీడియా ద్వారా సంప్రదించి థాయిలాండ్, ఇతర తూర్పు ఆసియా దేశాలకు ఉద్యోగాల పేరిట పంపుతున్నారు. పర్యాటక వీసాలపై ఏజెంట్లు మయన్మార్ సరిహద్దుల వరకు తీసుకెళ్తున్నారు. అక్కడనుంచి పడవల్లో నదులు దాటించి చివరికి సాయుధ తిరుగుబాటు దారుల నియంత్రణలో ఉన్న ప్రాంతాల్లో దింపుతున్నారు.అక్కడనుంచి బాధితులకు తీరని నరకయాతన సాగుతోంది. పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకుని బందీలుగా ఉంచుతున్నారు. చెప్పినపని చేయకుంటూ అవయవాలను తొలగిస్తామని బెదిరిస్తున్నారు. ఈ విధంగా మయన్మార్ సైబర్ క్రైమ ఇరుక్కున్న 60 మంది భారతీయులను మహారాష్ట్ర పోలీస్ సైబర్ విభాగం రక్షించగలిగింది. ఈ కేసుకు సంబంధించి ఒక విదేశీయుడితో సహా ఐదుగురు ఏజెంట్లను అరెస్ట్ చేసింది. ఇదిలా ఉండగా ఉత్తరాది కేంద్రంగా సైబర్ నేరాలు చేసే సూత్రధారులకు సహాయం చేసే పాత్రధారులు హైదరాబాద్ నగరంలో కూడా ఉంటున్నారు. బోగస్ వివరాలతో బ్యాంకు ఖాతాలు తెరిపించి ఇవ్వడం ద్వారా సహకరిస్తూ కమీషన్లు తీసుకుంటున్నారు. వర్క్ ఫ్రమ్‌హెూమ్ అన్న పేరుతో స్కామ్ నడుస్తుండడం ఇటీవలనే బయటపడింది. ఇందులో ప్రధాన పాత్ర వహించిన నలుగురిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. వర్క్ ఫ్రం హెూమ్ ఉద్యోగం ద్వారా రోజుకు రూ. 17 వేల నుంచి రూ. 18 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటోందని నమ్మిస్తున్నారు. అంతేకాదు తమ వద్ద కొన్ని స్కీమ్‌లు ఉన్నాయని పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయని నమ్మిస్తున్నారు.

# సంక్షోభంలో బంగ్లా ప్రభుత్వం



బంగ్లాదేశ్‌లో పెను రాజకీయ సంక్షోభం నేపథ్యంలో 2024 ఆగస్టులో షేక్ హసీనా పదవీచ్యుతి పాలయ్యారు. అవామీ లీగ్ ఆధ్వర్యంలో 16 ఏళ్ల హసీనా పాలనలో బంగ్లాదేశ్ ఆర్థికాభివృద్ధిలో సాగింది. అయితే నిరంకుశత్వం, ఎన్నికల్లో మోసాలు, అసమ్మతిపై ఉక్కుపాదం వంటి ఆరోపణలతో ఆమె ప్రజాగ్రహానికి లోనయ్యారు. అసంతృప్తితో చెలరేగిన విద్యార్థుల నేతృత్వంలోని నిరసనలు హసీనాను భారతదేశానికి పారిపోయేలా చేశాయి. దీంతో మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం నియమించబడింది. ఆయన లక్ష్యం ప్రజాస్వామ్య సంస్కరణల అమలు, రాజకీయ స్థిరత్వం సాధించడం, స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను దేశాన్ని సిద్ధం చేయడం. అయితే యూనస్ పగ్గాలు చేపట్టి ఏడాది కూడా గడవకముందే ఆయన నాయకత్వం విమర్శల పాలైంది. సంక్షోభంలో ఉన్న దేశాన్ని చక్కదిద్దడానికి బదులు విభజనలను మరింత పెంచారని విమర్శకులు వాదిస్తున్నారు.గతంలో చెలరేగిన హింసాకాండలో అవామీలీగ్ పాత్రపై విచారించడం, 2024 తిరుగుబాటు ఉద్యమంలో పాల్గొన్న కార్యకర్తలను రక్షించాల్సి ఉందన్న సాకుతో సవరించిన టెర్రరిస్ట్ నిరోధక చట్టం కింద అవామీలీగ్‌ను నిషేధించాలని 2025 మే 10న తాత్కాలిక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అతి పెద్ద తప్పిదం.అవామీలీగ్ పార్టీకి గొప్ప చరిత్ర ఉంది. బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర వహించింది. 40% ఓట్ల వాటా కలిగిన అవామీలీగ్‌కు బంగ్లాదేశ్ ప్రజలలో గణనీయమైన మద్దతు ఉంది. చట్టబద్ధమైన ప్రక్రియ గానీ, పారదర్శకత గానీ లేకుండా అమలు చేసిన నిషేధం జనాభాలో మెజారిటీకి ఆగ్రహం కలిగించింది. భారతదేశంతో సహా అంతర్జాతీయ దేశాలు అవామీలీగ్‌పై నిషేధాన్ని ఖండించాయి. స్పష్టమైన ఎన్నికల అవసరాన్ని ఆ దేశాలు నొక్కి చెప్పాయి. యూనస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య స్వేచ్ఛలను దెబ్బతీస్తోందని హ్యూమన్ రైట్స్ వాచ్ ఆరోపించింది. అలాంటి చర్యల కారణంగా హసీనా పాలనలో జరిగిన అణచివేత పునరావృతం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ జనరల్ వకార్-ఉజ్- జమాన్‌తో యూనస్‌కు గల సంబంధాలు పరిస్థితిని మరింత క్లిష్టతరం చేశాయి. షేక్ హసీనా పదవీచ్యుతి, యూనస్ నియామకంలో కీలక పాత్ర వహించిన ఆర్మీ చీఫ్ జమాన్ 2025 డిసెంబర్ నాటికి కొత్తగా ఎన్నికలు జరిగి తీరాలని బహిరంగంగానే డిమాండ్ చేశారు.ానవతా సహాయం కోసం మయన్మార్‌కు యూనస్ ప్రభుత్వం ప్రతిపాదించిన రఖైన్ కారిడార్ వంటి కీలక నిర్ణయాలను కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం మాత్రమే తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పేట్రేగిపోతున్న ఇస్లామిక్ టెర్రరిజం నియంత్రణలో యూనస్ ధోరణి, జాతీయ భద్రత విషయంలో ఆయన అనుసరిస్తున్న ఉదాసీన విధానాలతో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. దీనివల్ల సైన్యం ప్రభుత్వ కార్యకలాపాలలో జోక్యం చేసుకునే ప్రమాదం ఉందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. తోటి ప్రభుత్వ సలహాదారులతో యూనస్ ఈ విషయాలు చెప్పినప్పుడు ఆయనలో నిరాశ, నిస్పృహలు స్పష్టంగా కన్పించాయి. సరిగా పనిచేయలేకపోతే, ప్రధాన సలహాదారుగా ఉండడం వల్ల ప్రయోజనం ఏమిటి అన్న ప్రశ్న తలెత్తుతోంది. అల్లకల్లోలంగా ఉన్న రాజకీయ చిత్రాన్ని చక్కదిద్దేందుకు ఆయన చేసిన కృషిని ప్రశ్నించే ప్రకటన అది. ఉన్న సమస్యలు చాలవన్నట్లు అగ్నికి ఆజ్యం పోస్తూ, భారతదేశ ఈశాన్య ప్రాంతాన్ని ముఖ్యంగా సిలిగురి కారిడార్ ను కోడిమెడగా పేర్కొంటూ యూనస్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు భారతదేశంతో దౌత్య వివాదానికి దారి తీసింది.భారతదేశం ప్రధాన భూభాగాన్ని ఈశాన్యంలోని రాష్ట్రాలతో కలిపే ఇరుకైన ప్రదేశం భౌగోళికంగా, రాజకీయంగా ఎంతో సున్నితమైనది. ఈ ప్రాంతంలో కనెక్టివిటీ, రఖైన్ కారిడార్‌కు సంబంధించిన చర్చల నేపథ్యంలో యూసన్ చేసిన ఈ వ్యాఖ్య భారతదేశాన్ని రెచ్చగొట్టినట్లయింది.

సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ వేదికగా ఈ వ్యాఖ్య వెలుగులోకి వచ్చింది. అవామీలీగ్‌పై నిషేధం, బంగ్లాదేశ్‌లో బహిష్కరణకు గురైన హసీనా, భారతదేశంలో తలదాచుకోవడంతో ఇప్పటికే తీవ్రస్థాయిలో భారత బంగ్లాదేశ్ సంబంధాలు ఈ వ్యాఖ్యతో మరింత బెడిసికొట్టాయి. తన వ్యాఖ్యలు బెడిసికొట్టడంతో యూనస్ ఓ వివరణ జారీ చేస్తూ, తన వ్యాఖ్యను తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని కించపరచే ఆలోచన లేదని, ప్రాంతీయ కనెక్టివిటీలో ఎదురైన సవాళ్లను ఎత్తిచూపేందుకు చేసిన వ్యాఖ్యలని వివరణ ఇచ్చారు.బంగ్లాదేశ్ బలమైన ద్వైపాక్షిక సంబంధాలే కోరుతోందన్నారు. ఏదిఏమైనా అపార్థాలు తలెత్తినందుకు తాను చింతిస్తున్నారని యూసన్ తెలిపారు. అయితే యూనస్ భారత వ్యతిరేక భావజాలంతో ఉన్నారని, బహుశా పాకిస్తాన్, చైనా ప్రభావంతో ఆయన మాట్లాడుతున్నారని భారత అధికారులు, మీడియా ఆరోపించడంతో పెద్ద నష్టమే జరిగింది. బంగ్లాదేశ్‌కు కీలక ప్రాంతీయ భాగస్వామిగా భారత దేశం పాత్ర, ఆర్మీ జనరల్ జమాన్ పాక్ అనుకూల వైఖరి నేపథ్యంలో తలెత్తుతున్న ఆందోళనల దృష్ట్యా ఇది హానికరమైన పరిమాణమే. కోడి మెడ వ్యాఖ్య యూనస్ అనుభవరాహిత్యాన్ని నొక్కి చెబుతోంది. పాకిస్తాన్, చైనా వైపు ఆయన మొగ్గు చూపడం, అవామీలీగ్ పై నిషేధం వంటి పరిణామాల వల్ల ఉభయదేశాల సంబంధాలు మరింత దిగజారే ప్రమాదం ఉంది. ఈ దౌత్యపరమైన తప్పుడు చర్యను బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ, కొత్తగా ఏర్పడిన నేషనల్ సిటిజన్ పార్టీలకు ఆగ్రహం కలిగించాయి.యూనస్‌కు దేశాన్ని సరైన ధోరణిలో నడిపే వ్యూహాత్మక దూరదృష్టి లేదని వారు ఆరోపిస్తున్నారు. షేక్ హసీనాపై యూనస్‌కు గల ప్రతీకార భావనే ఆయన తప్పిదాలకు దారితీస్తోందని అంటున్నారు.హసీనా హయాంలో ఆయన మైక్రో ఫైనాన్స్‌కు సంబంధించి పథకాలకు న్యాయపరమైన అడ్డంకులు, వేధింపులు ఎదురయ్యాయి. ఆయన పాలనపై ఈ వ్యక్తిగత ఇబ్బందుల ప్రభావం కూడా పనిచేసి ఉంటుందని భావిస్తున్నారు. ఉదాహరణకు అవామీలీగ్‌ను నిషేధించాలన్న నిర్ణయం దేశంలో రాజకీయ సుస్థిరకు చేపట్టిన చర్యగా కాక, ప్రతీకార చర్యగా చాలా మంది చూస్తున్నారు. ఇది ఓటర్లలో చాలా మందిని దూరం చేసింది. యూనస్ తటస్థ మధ్యవర్తి అన్న ప్రతిష్ఠను దెబ్బతీసింది. బంగ్లాదేశ్‌లో అవామీలీగ్, బిఎన్‌పి పార్టీల మధ్య రాజకీయ అంతరాలు ఎక్కువ. సగం మంది అటు, మరికొందరుఇటు నిలిచారు. ఈ రెండు పార్టీల మధ్య చర్చలు ప్రోత్సహించి, రాజకీయ ప్రతిష్టంభన తొలగించడంలో యూనిస్ విఫలమయ్యారు. ఇక బంగ్లాదేశ్‌లోని ఎన్‌సిపి, బిఎన్‌పి పార్టీల మధ్య సంబంధాలు ఉప్పు, నిప్పు అన్నట్లు ఉన్నాయి.ఎన్‌సిపీతో సంబంధాలు ఉన్న కేబినెట్ సభ్యులను తొలగించాలని బిఎన్‌పి డిమాండ్ చేయగా, దేశంలో సుస్థిర రాజకీయ వాతావరణం నెలకొనేవరకూ మరికొంతకాలం యూనస్ అధికారంలో కొనసాగాలని ఎన్‌సిపి కోరుతోంది.

# టాప్-2లో బెంగళూరు







టాప్-2లో బెంగళూరు పాయింట్ల పట్టికలో టాప్-2 లక్ష్యంగా ఈ సీజన్‌లో ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ).. కీలక పోరులో బంతితో విఫలమైనా బ్యాట్‌తో దుమ్మురేపింది. లక్నో: పాయింట్ల పట్టికలో టాప్-2 లక్ష్యంగా ఈ సీజన్‌లో ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ).. కీలక పోరులో బంతితో విఫలమైనా బ్యాట్‌తో దుమ్మురేపింది. మంగళవారం లక్నో వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు.. ఆరు వికెట్ల తేడాతో ప్రత్యర్థిని ఓడించింది. లక్నో నిర్దేశించిన 228 పరుగుల భారీ ఛేదనను బెంగళూరు.. 18.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి దంచేసింది. ఛేదనలో తాత్కాలిక సారథి జితేశ్ శర్మ (33 బంతుల్లో 85 నాటౌట్, 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) మెరుపులకు తోడు విరాట్ కోహ్లీ (30 బంతుల్లో 54, 10 ఫోర్లు), మయాంక్ అగర్వాల్ (23 బంతుల్లో 41 నాటౌట్, 5 ఫోర్లు) రాణించారు.మొదట బ్యాటింగ్ చేసిన లక్నోకు.. రిషభ్ పంత్ (61 బంతుల్లో 118 నాటౌట్, 11 ఫోర్లు, 8 సిక్సర్లు) అజేయ శతకంతో చెలరేగగా మిచెల్ మార్ష్ (37 బంతుల్లో 67, 4 ఫోర్లు, 5 సిక్సర్లు) రాణించడంతో ఆ జట్టు 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ మ్యాచ్‌తో ఐపీఎల్-18లో లీగ్ దశ ముగిసింది. ఈ మ్యాచ్ ఫలితం అనంతరం బెంగళూరు, పంజాబ్ తలా 19 పాయింట్లతో సమానంగా ఉన్నా నెట్ రేట్ విషయంలో కింగ్స్ మెరుగ్గా ఉండటంతో ఆర్‌సీబీ రెండో స్థానానికి పరిమితమైంది. ఈనెల 29న పంజాబ్, బెంగళూరు క్వాలిఫయర్-1 ఆడనుండగా 30న జరిగే ఎలిమినేటర్‌లో గుజరాత్.. ముంబైతో తలపడనుంది.

లక్నో ఇన్నింగ్స్‌లో పంత్ ఇన్నింగ్సే హైలైట్. సీజన్ ఆసాంతం విఫలమైన అతడు.. ఆఖరి లీగ్ మ్యాచ్‌లో తానేంటో నిరూపించే ఇన్నింగ్స్ ఆడాడు. ఓపెనర్ బ్రీట్జ్ (14).. లక్నో స్కోరు 25 పరుగుల వద్దే ఔట్ అవడంతో క్రీజులోకి వచ్చిన పంత్.. మార్ష్‌తో కలిసి బౌండరీలు, సిక్సర్లతో చెలరేగాడు. వచ్చీరాగానే యశ్ దయాల్ 4వ ఓవర్లో 6, 4, 4తో బాదుడు మొదలుపెట్టిన పంత్.. భువనేశ్వర్ ఓవర్లో 6, 4 దంచాడు. సుయాశ్ బౌలింగ్‌లో రెండు బౌండరీలతో 29 బంతుల్లోనే అతడి అర్ధ శతకం పూర్తయింది. మరో ఎండ్‌లో మార్ష్ సైతం షెపర్డ్ బౌలింగ్ ఫోర్, సిక్సర్ కొట్టగా సుయాశ్ ఓవర్లో సిక్స్‌తో ఈ సీజన్‌లో 7వ హాఫ్ సెంచరీ నమోదుచేశాడు. ఈ క్రమంలో భువీ 16వ ఓవర్లో మార్ష్‌ను ఔట్ చేయడంతో లక్నో రెండో వికెట్ కోల్పోయింది. రెండో వికెట్‌కు పంత్-మార్ష్ ద్వయం 78 బంతుల్లోనే 152 పరుగులు జోడించింది. భువీనే వేసిన 18వ ఓవర్లో ఐదో బంతిని బౌండరీకి తరలించిన పంత్ 54 బంతుల్లో శతకాన్ని నమోదుచేశాడు.

ఛేదనలో బెంగళూరు ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. ఓపెన్ ఫిల్ సాల్ట్ (30), కోహ్లీ లక్నో బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడ్డారు. సాల్ట్‌ను ఆకాశ్ ఆరో ఓవర్‌లో పెవిలియన్‌కు పంపగా ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన రజత్ పటీదార్ (14) విఫలమయ్యాడు. లివింగ్‌స్టొన్ డకౌట్ అవగా అర్ధ శతకం తర్వాత కోహ్లీ కూడా నిష్క్రమించడంతో బెంగళూరు శిబిరంలో ఆందోళన మొదలైంది. కానీ జితేశ్.. కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో చెలరేగి మ్యాచ్‌ను ముగించాడు. మయాంక్ అతడికి చక్కటి సహకారం అందించాడు.

లక్నో: 20 ఓవర్లలో 227/3 (పంత్ 118లి, మార్ష్ 67, తుషారా 1/26, భువనేశ్వర్ 1/46)బీ బెంగళూరు: 18.4 ఓవర్లలో 230/4 (జితేశ్ 85లి, కోహ్లీ 54, ఓరూర్క్ 2/74, అవేశ్ 1/32)







## పాయింట్ల పట్టిక

| జ | | మ్యా | గె | ఓ | ఫ.తే | పా | ర.రే |
|---|---|---|---|---|---|---|---|
| పంజాబ్ | ✓ | 14 | 9 | 4 | 1 | 19 | 0.37 |
| బెంగళూరు | ✓ | 14 | 9 | 4 | 1 | 19 | 0.30 |
| గుజరాత్ | ✓ | 14 | 9 | 5 | 0 | 18 | 0.25 |
| ముంబై | ✓ | 14 | 8 | 6 | 0 | 16 | 1.14 |
| ఢిల్లీ | X | 14 | 7 | 6 | 1 | 15 | 0.01 |
| హైదరాబాద్ | X | 14 | 6 | 7 | 1 | 13 | -0.24 |
| లక్నో | X | 13 | 6 | 7 | 0 | 12 | -0.33 |
| కోల్‌కతా | X | 14 | 5 | 7 | 2 | 12 | -0.25 |
| రాజస్థాన్ | X | 14 | 4 | 10 | 0 | 8 | -0.54 |
| చెన్నై | X | 14 | 4 | 10 | 0 | 8 | -1.03 |

నోట్: జ- జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, ఫ.తే-ఫలితం తేలనిది పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

# 2026 కల్లా నక్సల్స్ రహిత భారత్..! అబుజ్మడ్‌లో చివరి దశకు చేరిన ఆపరేషన్

2026 కల్లా నక్సల్స్ రహిత భారత్..! అబుజ్మడ్‌లో చివరి దశకు చేరిన ఆపరేషన్ భారతదేశం నక్సలిజాన్ని ఎదుర్కొనేందుకు చారిత్రక విజయం సాధించింది. 24 రోజుల ఆపరేషన్ అబుజ్‌మడ్‌లో, భద్రతా దళాలు 216 మావోయిస్టు స్థావరాలను ధ్వంసం చేశాయి. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు అభయ్ శాంతి చర్చలకు విజ్ఞప్తి చేయడం గణనీయమైన అంశం. ఈ విజయంతో 2026 నాటికి నక్సలిజం పూర్తిగా నిర్మూలన అవుతుందని భావిస్తున్నారు.%భారతదేశం తన అత్యంత సంక్లిష్టమైన అంతర్గత భద్రతా ముప్పులలో ఒకటైన నక్సలిజాన్ని ఎదుర్కోవడంలో చారిత్రాత్మక పురోగతిని సాధించింది. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ జిల్లాలోని అబుజ్‌మద్ అడవులలో 24 రోజుల పాటు జరిగిన అపూర్వమైన ఆపరేషన్‌లో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో 2026 నాటికి భారతదేశం నుండి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించవచ్చని భద్రతా దళాలు ఇప్పుడు నమ్ముతున్నాయి.2025 ఏప్రిల్ 21న ప్రారంభమైన ఈ ఆపరేషన్ 1,200 చదరపు కిలోమీటర్ల కఠినమైన భూభాగాన్ని కవర్ చేసింది. 45ళీ%జ% మండే వేడి, దట్టమైన అడవులు, 450 కి పైగా మందు పాత్రలు అమర్చినప్పటికీ భద్రతా దళాలు 21 ఎన్‌కౌంటర్లలో పాల్గొని 216 మావోయిస్టు స్థావరాలను ధ్వంసం చేశాయి. బాంబు తయారీకి ఉపయోగించే నాలుగు సాంకేతిక విభాగాలను కూడా కూల్చివేశారు. %లూ+ూ(్రవశీజూశ్రీవ%'%ం ాఱఎవతీష్‌ఱశీఅ +బవతీతీఱశ్రీశ్రీఖ ాతీఎఎ%) సాంకేతిక విభాగం సభ్యులతో సహా 300 మందికి పైగా సాయుధ మావోయిస్టులు ఈ ప్రాంతంలో దాక్కున్నారు. మావోయిస్టులకు,ఇది కేవలం యుద్ధభూమి ఓటమి కాదు, ఇది ఒక తీవ్రమైన సైద్ధాంతిక ఎదురుదెబ్బ. ఒకప్పుడు 'ఎర్రకోట' అని పిలువబడే అబుజ్మద్ మానసిక కోట ఇప్పుడు కూలిపోతోంది. మావోయిస్టు నాయకత్వం ఇప్పుడు చిన్న చిన్న యూనిట్లుగా విడిపోయిందని భద్రతా సంస్థలు భావిస్తున్నాయి. 2025 చివరి నాటికి ఈ అగ్ర కమాండర్లను తొలగించడంపై దృష్టి కేంద్రీకరించారు. తద్వారా 2026 నాటికి నక్సలిజం పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని కేంద్ర నమ్ముతోంది.ఈ ఆపరేషన్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు అభయ్ 26



మంది సహచరుల మరణాన్ని అధికారులు ధృవీకరించారు. అలాగే శాంతి చర్చల కోసం ప్రధాన మంత్రి మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇది గణనీయమైన సైద్ధాంతిక లొంగుబాటును సూచిస్తుంది. ఒకప్పుడు దృఢంగా ఉన్న తిరుగుబాటు ఉద్యమం ఇప్పుడు ప్రజాస్వామ్య సంభాషణ ముందు వంగి ఉండవచ్చనే సంకేతాన్ని సూచిస్తుంది. ఈ ఆపరేషన్ ప్రభుత్వం, భద్రతా దళాల మనోధైర్యాన్ని పెంచడమే కాకుండా, దశాబ్దాలుగా భయంతో జీవిస్తున్న వేలాది మంది గ్రామస్తులలో ఆశను రేకెత్తించింది.

# ఈసారి వానలు కుమ్ముడే కుమ్ముడు.. 16 ఏళ్లలో తొలిసారి, అత్యధిక వర్షపాతం నమోదయ్యే ఛాన్స్:

జూన్ నెలలో భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ (%×వీణ%) అంచనా వేసింది. ఇది దీర్ఘకాలిక సగటులో 108 శాతం ఉంటుందని అంచనా వేసింది. 2025లో రుతుపవనాల ప్రారంభాన్ని సూచిస్తుంది. ఇది 16 సంవత్సరాలలో తొలిసారి. జూన్ నెలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని, ఇది దీర్ఘకాలిక సగటులో 108 శాతానికి చేరుకుంటుందని ఐఎండీ తెలిపింది. 2024 లో భారతదేశంలో 934.8 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది 2023 లో 820 మి.మీ కంటే పెరుగుతుంది. ఇది సగటు కంటే 94.4% ఎక్కువ.

మొత్తం వర్షాకాలంలో, దేశం దీర్ఘకాలిక సగటు వర్షపాతం 87 సెం.మీ.లో 106 శాతం ఉండవచ్చని %×వీణ% తెలిపింది. ఈ సీజన్‌లో రుతుపవనాల కోర్ జోన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం (దీర్ఘకాలిక సగటులో 106 శాతం కంటే ఎక్కువ) నమోదయ్యే అవకాశం ఉందని భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎం. రవిచంద్రన్ అన్నారు.

రుతుపవనాల కోర్ జోన్‌లో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా పరిసర ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతం నైరుతి రుతుపవనాల సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదు కానుంది. వ్యవసాయం దానిపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. వాయువ్య భారతదేశంలో సాధారణ వర్షపాతం నమోదవుతుందని, ఈశాన్యంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది.మధ్య, దక్షిణ భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. నైరుతి రుతుపవనాలు సాధారణ తేదీ కంటే 16 రోజులు ముందుగానే ముంబైకి చేరుకున్నాయని భారత వాతావరణ శాఖ (%×వీణ%) తెలిపింది. 1950 తర్వాత ఇంత త్వరగా రావడం ఇదే మొదటిసారి. 2009 తర్వాత భారత ప్రధాన భూభాగానికి ఇంత త్వరగా రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. ఆ సంవత్సరం మే 23న అది కేరళ రాష్ట్రానికి చేరుకుంది.నైరుతి రుతుపవనాలు సాధారణంగా జూన్ 1 నాటికి కేరళలోకి ప్రవేశిస్తాయి. జూన్ 11 నాటికి ముంబై చేరుకుంటాయి. జూలై 8 నాటికి దేశం మొత్తాన్ని కవర్ చేస్తాయి. ఇది సెప్టెంబర్ 17 నాటికి వాయువ్య భారతదేశం నుండి తిరోగమనం ప్రారంభించి అక్టోబర్ 15 నాటికి పూర్తిగా తిరిగి వస్తుంది.నైరుతి రుతుపవనాలు భారతదేశానికి చాలా ప్రత్యేకమైనవి కావడానికి మొదటి కారణం ఏమిటంటే, జూన్ నుండి సెప్టెంబర్ వరకు కురిసే ఈ రుతుపవనాల వర్షం దేశంలోని వార్షిక వర్షపాతంలో 70% ఉంటుంది. దీని అర్థం దేశ నీటి అవసరాలు ఎక్కువగా ఈ వర్షం ద్వారానే తీరుతాయి. భారతదేశంలోని వ్యవసాయ




భూమిలో 60% నీటిపారుదల కోసం రుతుపవనాలపై ఆధారపడి ఉంది. వరి, మొక్కజొన్న, మినుము, రాగి, అర్హార్ వంటి ఖరీఫ్ పంటలు నైరుతి రుతుపవనాలపై ఆధారపడి ఉంటాయి.రాబోయే కొద్ది రోజుల్లో కేరళ, కర్ణాటక, తీరప్రాంత మహారాష్ట్ర, గోవాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. అలాగే, కేరళ, ముంబై నగరంతో సహా కొంకణ్, మధ్య మహారాష్ట్రలోని ఘాట్ ప్రాంతాలు, కర్ణాటకలోని తీరప్రాంతం, పర్వత ప్రాంతాలలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఇదిలావుంటే, రుతుపవనాల అకాల రాక కేరళ, మహారాష్ట్రలలో భారీ విధ్వంసానికి కారణమైంది. ముంబైలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా జనజీవనం స్తంభించిపోయింది. ప్రధాన కూడళ్లలో ప్రతిచోటా నీరు నిలిచిపోయింది. రోడ్లు, మురుగు కాలువలు, మురుగు కాలువలు పొంగిపొర్లుతున్నాయి. మెట్రో, రైల్వే స్టేషన్లలోకి భారీగా నీరు ప్రవేశించింది. జనజీవనం అస్తవ్యస్థంగా మారింది.

# క్లాసులకు డుమ్మా కొడితే వీసా రద్దు

న్యూఢిల్లీ : వీసా నిబంధనలను ఉ ల్లంఘిస్తే.. బహిష్కరణ తప్పదని అమెరికా ప్రభుత్వం భారతీయ వి ద్యార్థులకూ, అంతర్జాతీయ విద్యార్థులకు మరో సారి ఘాటైన హెచ్చరిక జారీ చేసింది. విద్యార్థులు అం తా ఖచ్చితంగా వీసానిబంధనలకు కట్టుబడి ఉండాలని స్పష్టంచేసింది. కాలేజీలకు తెలియజేయకుండా చ దువు మానేసినా, తరగతులకు డు మ్మా కొట్టినా, స్టడీ కార్యక్రమాన్ని అర్థాంతరంగా మధ్యలో వదిలి వే సినా వారి వీసా రద్దు చేసే ప్రమా దం ఉందని ప్రభుత్వం స్పష్టం చే సింది. అంతే కాదు. భవిష్యత్ లో నూ ఎప్పుడూ అమెరికా వీసా పొం దే అర్హతను కూడా కోల్పోతారని హెచ్చరించారు. ఇమిగ్రేషన్ నిబంధనలను ఉల్లంఘించి, వ్యవహరించిన దాదాపు 4,700 మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాలు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే రద్దు చేసినట్లు మీడియా తెలిపింది.

అక్రమ వలసదారులు, అంతర్జాతీయ విద్యార్థులపై అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ కొరడా ఝుళిపించిన తర్వాత వరుసగా ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయి. చాలా కేసుల విషయంలో వందలాది మంది విద్యార్థుల వీసాలను, వారికి కానీ, వారు చదువుతున్న కాలేజీలకు కానీ, ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే వారికి సంబంధించిన స్టూడెంట్స్, ఎక్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ నుంచి వారి పేర్లను



తొలగించిన ట్లు తెలిసింది. అమెరికా హోమ్ లాండ్ సెక్యూరిటీ సంస్థ, ఇమిగ్రేషన్ కస్టమ్స్ ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ స్టూడెంట్స్, ఎక్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ విధానం ద్వారా అంతర్జాతీయ విద్యార్థులు, ఎక్ఛేంజ్ విజిటర్ల కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ ఉంటాయి. మరో పక్క 2023లో అమెరికా కౌన్సిలర్ల బృందం ప్రపంచంలో అన్ని దేశాలకన్నా ఎక్కువగా లక్షా 40 వేల స్టూడెంట్ వీసాలను భారతీయులకే జారీచేసింది. ఈ మేరకు వీసాలు జారీ చేయడం వరుసగా మూడో ఏడాది.